www.visalaandhra.com

స్థాపితం : 1952

విశాలాంధ్ర

అక్షరాక్షరం అభ్యుదయం

VISALAANDHRA Regd No.VJ/042/2021-23

గురువారం 27-06-2024 | విజయవాడ ప్రచురణ | Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam | సంపుటి : 73, సంచిక : 6 పేజీలు : 8, వెల: రూ.5.00

తెలుగుజాతి స్మృతిలో
సదా పదిలం

తెలుగు వెలుగుల్లో
మీ పేరు చిరస్మరణీయం.



తెలుగు జాతికి
గర్వకారణం.
తెలుగు అక్షరానికి
నిలువెత్తు సంతకం.

సంస్మరణ సభ

సుప్రభాత సూర్యుడా వందనం.

మహోన్నత తేజమా అభివందనం..



రామోజీరావు

తెలుగు వెలుగు, మీడియా దిగ్గజం, ఆదర్శ పారిశ్రామికవేత్త, నిత్యకృషీవలుడు, ప్రజల అభ్యున్నతికై శ్రమించిన మహామనీషి, పద్మవిభూషణ్ రామోజీరావు గారి అసాధారణ, అద్భుత జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం.. శక్తివంతం.. ఆచరణీయం.. చిరస్మరణీయం.. వారి జీవితాన్ని స్మరించుకుని, విజయాల్ని తలచుకుని, మధుర జ్ఞాపకాలను పంచుకునేందుకు వారి ఆదర్శాలను గౌరవిస్తూ మేము నిర్వహిస్తున్న ఈ సంస్మరణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుతున్నాం.

రండి.. మరలిరాని మహామనీషికి శిరసా.. మనసా.. సమర్పిద్దాం.. సహృదయ సుమాంజలి!

తేదీ: 27.06.2024 I సాయంత్రం 4 గం.ల నుంచి
వేదిక: అనుమోలు గార్డెన్స్, కానూరు, విజయవాడ

ముఖ్య అతిథి

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

జారీ చేసిన వారు : కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

కీలక నియామకాల్లో రాహుల్ పాత్ర కీలకం

సీబీఐ అధిపతి నుంచి ఎన్నికల ప్రధానాధికారి వరకు...

న్యూఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి గుర్తింపు లభించడంతో ఇక నుంచి కీలక నియామకాల్లో ఆయన భాగస్వామిగా ఉంటారు. సీబీఐ డైరెక్టర్, ప్రధాన ఎన్నికల కమిషనర్లు, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్, చీఫ్ విజిలెన్స్ కమిషనర్ వంటి కీలక అధికారుల నియామక ప్రక్రియలో రాహుల్‌గాంధీ పాల్గొంటారు. రాహుల్‌గాంధీ బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు స్వీకరించారు. గత రెండు లోక్‌సభల్లో కాంగ్రెస్‌కు చెందిన మల్లికార్జున ఖర్గే, అధీర్ రంజన్ చౌదరి కాంగ్రెస్ పక్షాన ఉన్నారు. ఈ నియామకాలలో చాలా వరకు ఎంపిక ప్యానెల్‌లలో ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి ఉంటారు. దీంతో ప్రభుత్వానికి 2-1 ప్రయోజనం ఉంటుంది. అయితే ప్రతిపక్ష నాయకుడిగా గాంధీకి ఒక అభిప్రాయం ఉంటుంది. గాంధీ కుటుంబంలో 54 ఏళ్ల నేత రాహుల్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన మూడో వ్యక్తి. అతని తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 1989-90లో వీపీ సింగ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. అతల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1999-2004 వరకు అతని తల్లి, యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఈ పదవి చేపట్టారు. ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీకి కేబినెట్ మంత్రి హోదా లభిస్తుంది. పార్లమెంటు భవనంలో ఓ కార్యాలయం, సిబ్బంది ఉంటారు. తన కొత్త పాత్రలో

రాహుల్‌గాంధీ తాను సాధారణంగా ధరించే తెల్లటి టీ-షర్టు-ట్రౌజర్‌కు భిన్నంగా తెల్లటి కుర్తా-పైజామా ధరించి కనిపించారు. ప్రతిపక్షం, అధికారం పక్షం సభ్యుల మధ్య బుధవారం ఆసక్తికరమైన దృశ్యం చోటుచేసుకుంది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ... నూతన స్పీకర్‌గా ఎన్నికయిన ఓం బిర్లా వద్దకు వెళ్లి అభినందించారు. ఇదే సమయంలో రాహుల్ అక్కడే ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి కరచాలనం చేయడంతో పాటు ఇద్దరు నేతలు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి స్పీకర్‌ను ఆయన కుర్చీ వద్దకు తీసుకెళ్లారు.

ప్రజల గొంతుకనవుతా: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయిన ఓం బిర్లాను రాహుల్ గాంధీ అభినందించారు. 18వ లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ బుధవారం తొలి ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల గొంతుక వినిపించేందుకు తమను అనుమతించాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు చొరవ చూపాలని స్పీకర్‌ను రాహుల్ కోరారు. 17వ లోక్‌సభతో పోలిస్తే ప్రస్తుత సభలో విపక్షం జన గళాన్ని మరింత బలంగా వినిపిస్తుందని చెప్పారు. లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయిన మిమ్మల్ని ఇండియా ఐక్య సంఘటన తరపున అభినందిస్తున్నానని తెలిపారు. సభా నిర్వహణలో తాము పూర్తిగా సహకరిస్తామని విపక్షం తరపున రాహుల్ గాంధీ స్పీకర్‌కు హామీ ఇచ్చారు. విపక్షం మాట్లాడేందుకు అనుమతించడంతో పాటు భారత ప్రజల పక్షాన తమ ప్రాతినిధ్యాన్ని అనుమతిస్తారనే విశ్వాసం తమకుందని చెప్పారు. 'సభను ఎంత సమర్థవంతంగా నడిపిస్తున్నారనేది ప్రశ్న కాదు... భారత వాణిని ఎంత వరకు వినిపించేందుకు అనుమతిస్తున్నారన్నది ప్రశ్న. అందువల్ల ప్రతిపక్షాల గొంతు మూసేసి సభను సమర్థవంతంగా నడపాలన్నది అప్రజాస్వామిక ఆలోచన. ప్రతిపక్షాలు రాజ్యాంగాన్ని రక్షించాలని

భారత ప్రజలు ఆశిస్తున్నట్లు ఈ ఎన్నికలు రుజువుచేశాయి. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షాలను అనుమతించడం ద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యతను మీరు నిర్వర్తిస్తారన్న నమ్మకం మాకుంది' అని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ నాయకుడు ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, కేరళలోని వయనాడ్ రెండు స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అయితే ఆయన వయనాడ్ స్థానాన్ని ఖాళీ చేశారు. ఆయన సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తరువాత జరిగే ఉప ఎన్నికలో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు.

కలాం నుండి కాల్ వస్తే...: సుధామూర్తి

న్యూఢిల్లీ: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నుండి కాల్ వస్తే.. రాంగ్‌కాల్ అనుకొని పొరపడ్డానని, ఆ తరువాత విషయం తెలిసి ఆశ్చర్యపోయానని ప్రముఖ రచయిత్రి, ఎంపీ సుధామూర్తి తాజాగా ఎక్స్ వేదిగా గుర్తు చేసుకున్నారు. ఏపీజే అబ్దుల్ కలాం నుంచి తనకు ఫోన్ వస్తే రాంగ్ కాల్ అంటూ ఆపరేటర్‌కి చెప్పిన సంగతిని ప్రస్తావించారు. నిజానికి తన భర్త నారాయణ మూర్తికి ఉద్దేశించిన కాల్ ఏమో అనుకుని పొరపాటు పడ్డానని చెప్పారు. ఆ తరువాత విషయం తెలిసి చాలా సంతోషించానని ఆమె తెలిపారు. ఎక్స్ వేదికగా సుధామూర్తి దీనికి సంబంధించిన ఒక ఆడియో క్లిప్‌ను కూడా షేర్ చేశారు. ఇందులో అబ్దుల్ కలామ్ నుంచి తనకు ఫోన్ వచ్చినప్పుడు ఏం జరిగిందో వివరించారు. 'ఐటీ డివైడ్' పేరుతో సుధామూర్తి ఒక కాలమ్ నడిపేవారు. దీన్ని అబ్దుల్ కలాం క్రమం తప్పకుండా చదివేవారు. అంతేకాకుండా ఈ రచనను బాగా ఆస్వాదించేవారు. ఇదే విషయాన్ని స్వయంగా ఆమెకు చెప్పేందుకు అబ్దుల్ కలాం ఫోన్ చేశారు. అయితే రాష్ట్రపతి భవన్ నుంచి తనకు ఫోన్ కాల్ వస్తే 'రాంగ్ కాల్' అని (ఆపరేటర్‌కి) తాను సమాధానం ఇచ్చానని సుధామూర్తి వెల్లడించారు. తన భర్త నారాయణమూర్తికి చేయబోయి తనకు చేశారేమో అనుకున్నానని, అందుకే పొరబడి అలా చెప్పినట్టు ఆమె పేర్కొన్నారు. అయితే 'లేదు లేదు.. ఆయన (అబ్దుల్ కలాం) ప్రత్యేకంగా మీ పేరే చెప్పారు' అని ఆపరేటర్ చెప్పడంతో ఆమె ఆశ్చర్యపోయారు. తన కాలమ్ చదివి ప్రశంసించడానికి అబ్దుల్ కలాం ఫోన్ చేశారని తెలిసి చాలా సంతోషించాననీ, చాలా బావుందంటూ మెచ్చుకున్నారని సుధామూర్తి ప్రస్తావించారు. ఈ సందర్భంగా కలాం నుంచి పొరపురస్కారం అందుకుంటున్న ఫోటోని ఆమె పోస్ట్ చేశారు.

మధ్యప్రదేశ్‌లో అమానుషం

వివస్త్రుడిని చేసి దళితుడిపై దాడి: ముగ్గురి అరెస్టు

ఛాతర్‌పూర్: ఓ దళిత యువకుడిని వివస్త్రుడిని చేసి, తీవ్రస్థాయిలో వేధించిన అమానవీయ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఛాతర్‌పూర్ నగరంలో వెలుగు చూసిందని. ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు. ఈ మేరకు సీనియర్ పోలీసు అధికారి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన క్లిప్ ఒకటి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టిందని చెప్పారు. బాధితుడి తల నుంచి రక్తం కారుతుండటం, ఇద్దరు వ్యక్తులు కలిసి అతని బట్టలు ఊడదీస్తున్న దృశ్యాలతో పాటు... అతనిపై బెల్టుతో, నాటు తుపాకీ వెనుకభాగంతో కొడుతున్న దృశ్యాలు అందులో కనిపించాయి. ఇద్దరు దాడి చేస్తుంటే మూడో వ్యక్తి దానిని వీడియో తీశారు. బాధితుడిని తిట్టడం, తన పోలీసు బంధువును పిలవమని గదమాయించడం, నగ్నంగానే అక్కడ నుంచి పారిపోయేలా చేయడం ఆ వీడియోలో కనిపించింది. రాత్రి ఇంటికి వెళుతున్న సమయంలో బాధితుడిని అడ్డుకొని అతనిని నిందితులు అపహరించినట్లు ఛాతర్‌పూర్ ఎస్పీ ఆగంజైన్ వెల్లడించారు. వీడియో ఆధారంగా నిందితులను దేవా అలియాస్ దేవేంద్ర ఠాకూర్, లక్కీ ఘోశీ, అను ఘోశీగా గుర్తించామని, వారిని అరెస్టు చేసి, పిస్టళ్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ముగ్గురు నిందితులు నేరచరితులని ఆయనన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు హత్యాయత్నం, అపహరణ, దోపిడీ, బెదిరించడం వంటి ఆరోపణలతో ఐపీసీ సహా ఎస్సీ-ఎస్టీ (దురాగతాల నివారణ) చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను విచారించి, ఇంకెంత మంది ప్రమేయం ఉన్నదని ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

ఎన్డీయే ఎంపీల డిమాండ్

న్యూఢిల్లీ: 1975లో ఎమర్జెన్సీ విధించడం ద్వారా రాజ్యాంగాన్ని ఉల్లంఘించినందుకు ప్రతిపక్ష పార్టీ క్షమాపణలు చెప్పాలని బీజేపీ ఎంపీలతో పాటు కేంద్ర మంత్రులు బుధవారం కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. పార్లమెంటు ఆవరణలో ఆందోళనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. రాజ్యాంగ విలువలను మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని కాంగ్రెస్‌తో పాటు ఇండియా ఐక్య సంఘటన విమర్శిస్తుండటంతో... ఎమర్జెన్సీ నెపంతో కాంగ్రెస్‌పై ఎన్డీయే ఎంపీలు ప్రతిదాడికి దిగారు. ఎమర్జెన్సీకి 49 ఏళ్లు అయిన సందర్భంగా 'ఎమర్జెన్సీ విధించినందుకు కాంగ్రెస్ సిగ్గుపడాలి', 'క్షమాపణ చెప్పాలి' అని పార్లమెంటు ఆవరణలో నినాదాలిచ్చారు. నాడు ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి రాజ్యంగంపై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు ఒక తీర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభను వాయిదా వేశారు. దీంతో బయటకు వచ్చిన తర్వాత ఎన్డీయే ఎంపీలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, ప్రహ్లాద్ జోషి, కిరణ్ రిజిజు, లల్లన్ సింగ్, అర్జున్ మేఘవాల్, గిరిరాజ్ సింగ్, గజేంద్ర సింగ్ షెకావత్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. 'రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి మాట్లాడేవారికి అద్దం చూపించడం అవసరం, రాజ్యాంగాన్ని తుడిచిపెట్టాలనుకున్నది వాళ్లే... అందుకే రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలన్న నినాదాలు వినిపిస్తున్నాయి' అని బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర అన్నారు. ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని ముక్కలు చేసిన పార్టీకి దాని విలువల గురించి మాట్లాడే హక్కులేదని జేడీయూ ఎంపీ లల్లన్ సింగ్ వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఎమర్జెన్సీకి 49 ఏళ్లు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను బీజేపీ చేపట్టింది. దీనిని వారోత్సవంగా జరుపుతోంది.

స్పెక్ట్రమ్ వేలానికి తగ్గిన ఆదరణ

న్యూఢిల్లీ: మొబైల్ వాయిస్ కాల్స్, డేటా కోసం కేంద్రం నిర్వహించిన టెలికాం స్పెక్ట్రమ్ వేలం ముగిసింది. మొత్తం రూ.96,238 కోట్ల విలువైన 10 జీహెచ్‌జడ్ స్పెక్ట్రమ్‌ను వేలానికి ఉంచగా... కేవలం రెండ్రోజుల్లోనే వేలం ముగిసింది. 12 శాతం స్పెక్ట్రానికి మాత్రమే బిడ్డింగులు వచ్చాయి. తొలిరోజు ఐదు రౌండ్ల బిడ్డింగ్‌లో రూ.11,340 విలువైన బిడ్లను టెలికాం కంపెనీలు సమర్పించగా... బుధవారం ఎలాంటి బిడ్లూ లేకపోవడంతో ఉదయం 11.30 గంటలకే వేలం ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఈ వేలంలో పాల్గొన్నాయి. బుధవారం వేలం ముగిసే సమయానికి కేవలం 140-150 ఎంహెచ్‌జడ్ స్పెక్ట్రానికే బిడ్లు దాఖలైనట్లు తెలుస్తోంది. దీంతో రూ.11వేల కోట్లు మాత్రమే ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది. 2022లో చివరిసారిగా నిర్వహించిన స్పెక్ట్రమ్ వేలం ఏడు రోజుల పాటు సాగింది. మొత్తం రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జీ స్పెక్ట్రమ్‌ను టెలికాం కంపెనీలు కొనుగోలు చేశాయి. ఇందులో జియో టాప్ బిడ్డర్‌గా నిలిచింది. సుమారు రూ.88,078 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను ఆ కంపెనీ దక్కించుకుంది. ఎయిర్‌టెల్ రూ.43,084, వొడాఫోన్ ఐడియా రూ.18,799 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేశాయి. తాజాగా నిర్వహించిన వేలం రెండ్రోజులకే ముగియడం ఆశ్చర్యం కలిగించింది.

మంత్రి ఉదయనిధికి బెయిల్

చెన్నై: సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యల ఆరోపణపై రాష్ట్ర మంత్రి ఉదయనిధికి బెంగళూరు న్యాయస్థానం నిబంధనలతో కూడిన బెయిలు మంజూరు చేసింది. నగరంలో గత ఏడాది సెప్టెంబరు 20వ తేదీన 'సనాతన నిర్మూలన మహానాడు' జరిగింది. అందులో పాల్గొన్న మంత్రి ఉదయనిధి డెంగ్యూ, మలేరియాల్లానే సనాతన ధర్మాన్ని నిర్మూలించాల్సిన అవసరముందని వ్యాఖ్యానించారు. దీనిపై దేశవ్యాప్తంగా హిందూ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు 8 కేసులు నమోదయ్యాయి. ఉదయనిధిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలంటూ బెంగళూరుకు చెందిన రమేశ్ బెంగళూరులోని ఎంపీ, ఎమ్మెల్యేల కేసులు విచారిస్తున్న ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. ఈ 8 కేసులు వేర్వేరు రాష్ట్రాల్లో దాఖలైన నేపథ్యంలో అన్నింటినీ ఒకటిగా చేర్చి ఒకే ప్రాంతంలో విచారించాలని కోరుతూ ఉదయనిధి తరపున న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ముఖ్యంగా, ఉదయనిధితో పాటు సనాతన ధర్మ నిర్మూలన మహానాడు ఏర్పాటుచేసిన వెంకటేశ్, ఆదవన్, మధుకూర్ రామలింగం తదితరులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని రమేశ్ పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ కేసులో మంత్రి ఉదయనిధికి బెంగళూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

'నీట్' అక్రమాలపై జేఎన్‌యూ విద్యార్థుల ఆందోళన

విద్యామంత్రి రాజీనామా...

తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్

న్యూఢిల్లీ: నీట్-యూజీ అక్రమాలకు వ్యతిరేకంగా జవహర్ లాల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం (జేఎన్‌యూఎస్‌యూ) అధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం ఆందోళన జరిగింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) రద్దు, విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు విద్యార్థులు డిమాండ్ చేశారు. ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ), ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్రాంతికారీ యువ సంఘటన్‌తో సహా అనేక విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, ఎన్‌టీఏను రద్దు చేయాలన్న ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు. అవే నినాదాలు ఇచ్చారు. నీట్-యూజీ పరీక్షను తిరిగి నిర్వహించాల డిమాండ్ చేశారు. పరీక్షల వికేంద్రీకరణకూ వారు డిమాండ్ చేశారు. జవహర్‌లాల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎన్‌టీఏ నిర్వహించిన పరీక్షల రద్దు కోసం జేఎన్‌యూఎస్‌యూ ఇప్పటికే డిమాండ్ చేస్తోంది. యూజీసీ-నెట్, నెట్ పీజీతో పాటు ఈ ఏజెన్సీ నిర్వహించిన అనేక పరీక్షలు రద్దయ్యాయి. ప్రశ్నపత్రం

లీకేజి వంటి అవతవకలు జరిగినట్లు తేలింది. ఇదే క్రమంలో జేఎన్‌యూ విద్యార్థుల సంఘం ఒక వినతిపత్రాన్ని వీసీ శాంతిశ్రీ డి పండిట్‌కు అందజేసింది. తమ వర్సిటీ పీహెచ్‌డీ కోర్సులలో ప్రవేశాల కోసం పాత పద్ధతిలోనే జేఎన్‌యూ ప్రవేశ పరీక్ష (జేఎన్‌యూఈఈ) నిర్వహించాలని కోరింది. అలాగే ఉమ్మడి వర్సిటీ ప్రవేశ పరీక్ష (సీయూఈటీ)ని రద్దు చేయాలని కూడా విజ్ఞప్తి చేసింది.

ఓం బిర్లా వరుసగా రెండోసారి...

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ పదవికి ఓం బిర్లా మూజువాణి ఓటు ద్వారా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్డీయే) అభ్యర్థి ఓం బిర్లా కాంగ్రెస్‌కు చెందిన కోడికున్నిల్ సురేశ్‌పై విజయం సాధించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఓం బిర్లా పేరును ప్రతిపాదించగా, ప్రతిపక్షం నుంచి కె.సురేశ్ పేరును ప్రతిపాదించారు. ఆ తర్వాత లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లాను ఎన్నుకోవాలన్న ప్రతిపాదన మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. దీంతో బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా రెండోసారి ఎంపికయ్యారు. గతంలో బలరాం జాకర్ రెండుసార్లు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. చాలామంది నాయకులు స్పీకర్ అయిన తర్వాత ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ ఓం బిర్లా ఎన్నికల్లో గెలిచారు. సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా గతంలో ఓం బిర్లా సభను కొంతమేరకు సమర్థవంతంగానే నడిపినట్లు గుర్తింపు పొందారు. దీంతో ప్రధాని మోదీ ఈసారి కూడా ఓం బిర్లావైపే మొగ్గుచూపారు. అయితే

ఎవరీ ఓం బిర్లా, ఆయన నేపథ్యం ఏంటనే విషయాలను పరిశీలిస్తే...ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటాకు చెందినవారు. కోటా బంది లోక్‌సభ స్థానం నుంచి ఆయన మూడోసారి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బీజేపీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2003 నుంచి ఓం బిర్లా ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2008లో కోటా దక్షిణ స్థానం నుంచి కాంగ్రెస్ నేత శాంతి ధరివాల్‌పై విజయం సాధించారు. 2013లో కోటా దక్షిణ స్థానం నుంచి మూడోసారి గెలుపొందారు. అయితే 2014లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ గెలిచారు. 2019లో బీజేపీ ఆయనను స్పీకర్‌గా చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఓం బిర్లా హయాంలో ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, మూడు క్రిమినల్ చట్టాల అమలు సహా అనేక ముఖ్యమైన కార్యక్రమాలు జరిగాయి. ఆయన పదవీకాలంలో లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు. ఇక ఓం బిర్లా 1962 నవంబర్ 23న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. ఆయన తండ్రి పేరు కృష్ణ బిర్లా, తల్లి పేరు శకుంతలా దేవి. మార్చి 11, 1991న, ఆయన డాక్టర్ అమితా బిర్లాను వివాహం చేసుకున్నారు. వీరికి ఆకాంక్ష, అంజలి బిర్లా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓం బిర్లా 1986లో మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుంచి ఎం కామ్ డిగ్రీ పూర్తి చేశారు.

కర్నాటక కాంగ్రెస్‌లో 'డిప్యూటీ' చిచ్చు

మరో మూడు డిప్యూటీ సీఎం పదవుల కోసం మంత్రుల డిమాండ్

తుది నిర్ణయం అధిష్టానానిదేనన్న సీఎం సిద్ధరామయ్య

మంత్రుల ప్రకటనపై డీకే అసంతృప్తి

బెంగళూరు: కర్నాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో ఉప ముఖ్యమంత్రుల వ్యవహారం చిచ్చు రేపుతోంది. వీరశైవ-లింగాయత్, ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన నేతలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వాలని కొందరు మంత్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం సిద్ధరామయ్య కేబినెట్‌లో వొక్కలిగ సామాజికవర్గానికి చెందిన డీకే శివకుమార్ మాత్రమే ఉప

ముఖ్యమంత్రిగా ఉన్నారు. కాగా దీనిపై కాంగ్రెస్ అధిష్టానం తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందో అదే ఫైనల్ అని సిద్ధరామయ్య విలేకరులతో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాగా మరో ముగ్గురు డిప్యూటీ సీఎంలను ఉండాలని మంత్రులు చేసిన ప్రకటన... ఈ ప్రభుత్వ పదవీ కాలంల రెండున్నరేళ్ల తర్వాత సీఎం పదవిని చేపట్టాలని శివకుమార్ భావిస్తున్నట్లు వార్తలొస్తున్న నేపథ్యంలో ఆయన్ను అదుపులో ఉంచేందుకు, ప్రభుత్వం, పార్టీ రెండింటిలో ఆయన పలుకుబడి తగ్గించేందుకు సిద్ధరామయ్య శిబిరం వేసిన ప్లాన్‌లో భాగమేనని కాంగ్రెస్‌లోని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సన్నిహితులుగా భావిస్తున్న సహకార మంత్రి కేఎన్ రాజన్న, గృహనిర్మాణ శాఖ మంత్రి బీ జెడ్ జమీర్ అహ్మద్ ఖాన్, ప్రజా పనుల మంత్రి సతీష్ జార్కిహోళి, మరికొందరు ఈ వారం ప్రారంభంలో ప్రభుత్వంలో ముగ్గురు డిప్యూటీ సీఎంల అంశాన్ని లేవనెత్తారు. గత ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడ్డారు. అయితే సీఎం పదవి డిమాండ్‌ను వదులుకుని... డిప్యూటీ సీఎంగా వ్యవహరించేలా శివకుమార్‌ను ఒప్పించే క్రమంలో కాంగ్రెస్ అధిష్టానం ఆయన ఒక్కరే డిప్యూటీ సీఎంగా ఉంటారని నిర్ణయించింది. కాగా మరో మూడు వర్గాలకు ఉపముఖ్యమంత్రి పదవులు కావాలన్న మంత్రుల డిమాండ్‌పై శివకుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఈ విషయమై పార్టీ తగిన స్పందిస్తుందని మంగళవారం చెప్పారు. 'ఎవరైనా ఏదైనా చెబితే మీరు (మీడియా) వార్తల్లో పెడతారు. నేను ఎందుకు చెప్పాలి. వార్తల్లో కనిపించడం ద్వారా సంతోషంగా ఉన్న వ్యక్తులను నేనెందుకు కాదనాలి.. ఎవరైనా ఏదైనా డిమాండ్ చేయనివ్వండి... పార్టీ తగిన విధంగా స్పందిస్తుంది. సింపుల్' అని డీకే శివకుమార్ అన్నారు. మరికొంతమంది డిప్యూటీ సీఎంలను నియమించే యోచన పార్టీలో ఉందా అని అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ... 'దయచేసి మల్లికార్జున ఖర్గే (ఏఐసీసీ అధ్యక్షుడు), మా ఇంచార్జిని కలవండి... ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్యమంత్రిని అడగండి' అన్నారు.

ఢిల్లీ ప్రభుత్వంపై కేంద్రం వివక్ష

కేజ్రీవాల్‌ను అక్రమ కేసులో ఇరికించారు

ఎస్పీ అధినేత అఖిలేశ్ మండిపాటు

న్యూఢిల్లీ: ఢిల్లీ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై కేంద్రంలోని మోదీ సర్కారు అత్యంత వివక్ష చూపుతోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ మండిపడ్డారు. ఇక్కడి ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఢిల్లీ జలవనరులశాఖ మంత్రి అతిశిని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకరులతో

మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రుల సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. ఢిల్లీ జలవనరుల శాఖ మంత్రి అతిశి ఆరోగ్యం గురించి ఆరా తీసేందుకే వచ్చానన్నారు. ధైర్యవంతురాలైన ఆమెకు ప్రజల కోసం ఎలా పోరాడాలో తెలుసునన్నారు. ఢిల్లీ సమస్యల పరిష్కారానికి ఆమె నిరంతరం పోరాడుతున్నారని యాదవ్ అన్నారు. ఢిల్లీ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై కేంద్రం వివక్ష చూపిందన్నారు. కేజ్రీవాల్ ఆరోగ్యం, విద్య, ఇతర సౌకర్యాల మెరుగుదలకు కృషి చేసినా కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందని మండిపడ్డారు. వివిధ కేసుల్లో బీజేపీకి ముప్పు కలిగించే వ్యక్తులపై సీబీఐ అక్రమ కేసులు పెడుతోందన్నారు. 'ఆయన (కేజ్రీవాల్) బయటకు వస్తాడని కేంద్రానికి తెలిసి ఉండాలి... ఆయన బయటకు రాకుండా, ప్రభుత్వం పనిచేయకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా ఉండేందుకు సీబీఐని దుర్వినియోగం చేసి కేసులో ఇరికించారు' అని అఖిలేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ సహా ఇతర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందన్నారు. సీపీఎం నాయకురాలు బృందా కారత్ కూడా అతిశిని పరామర్శించి... ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. 'నేను అతిశీని కలవడానికి ఇక్కడికి వచ్చాను. ఆమె ఢిల్లీ ప్రజల కోసం చాలా ధైర్యంగా పోరాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎల్‌జీ ఈ సమస్యపై పక్షపాతంతో వ్యవహరించడం విచారకరం. ఇది ప్రజల పోరాటం అతిశీది కాదు. నేను ఆమెకు సెల్యూట్ చేయడానికి వచ్చాను' అన్నారు. నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న ఢిల్లీకి హర్యానా నుంచి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ... అతిశి ఈనెల 21న నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం ఆసుపత్రిలో చేర్చారు. కాగా ప్రస్తుతం అతిశి పరిస్థితి నిలకడగా ఉందని, ఆమెను ఐసీయూ నుంచి వార్డుకు తరలించామని ఎల్ఎన్‌జేపీ వైద్యులు తెలిపారు.

అఖిలేశ్ కుటుంబం నుంచి ఐదుగురు ఎంపీలు

న్యూఢిల్లీ: ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం చాలా కష్టం. వార్డు సభ్యుడిగా గెలవడమే అంతంత మాత్రం. అయితే,. ఉత్తరప్రదేశ్ నుంచి అఖిలేశ్ యాదవ్ కుటుంబం నుంచి ఏకంగా ఐదుగురు ఎంపీలయ్యారు. ఆ ఐదుగురు మంగళవారం ఎంపీలుగా ప్రమాణం చేశారు. అఖిలేశ్ యాదవ్ తండ్రి ములాయం సింగ్ యాదవ్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నారు. మూడుసార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ములాయంసింగ్ రాజకీయ వారసుడిగా అఖిలేశ్ యాదవ్ సమాజ్‌వాదీపార్టీ బాధ్యతలు స్వీకరించారు. అఖిలేశ్ కూడా యూపీ సీఎంగా పనిచేశారు. యాదవ్ కుటుంబానికి ఉత్తరప్రదేశ్‌లో గట్టిపట్టుంది. మరోవైపు బలమైన యాదవసామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆ కుటుంబానికి కలిసొచ్చింది. ఈసారి ఎన్నికల్లో అఖిలేశ్ యాదవ్ కుటుంబానికి చెందిన ఐదుగురు ఎంపీలుగా పోటీచేసి గెలిచారు. సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ కన్నౌజ్ నుంచి గెలుపొందారు. ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుండి 2.21 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. అఖిలేశ్ యాదవ్ కుటుంబానికి చెందిన ధర్మేంద్ర యాదవ్ అజంగఢ్ నుంచి, అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్ నుంచి, ఆదిత్య యాదవ్ బదౌన్ నుంచి విజయం సాధించారు.

గురువారం
27-06-2024
విజయవాడ ప్రచురణ
సంపుటి : 73, సంచిక : 6
పేజీలు : 8, వెల: రూ.5.00
Simultaneously published from
Vijayawada, Hyderabad, Visakapatnam,
Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

రాహుల్‌కు యూపీ కోర్టు సమన్లు

లక్నో : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఉత్తర ప్రదేశ్ కోర్టు బుధవారం సమన్లు జారీ చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అభ్యంతర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై రాహుల్‌పై పరువు నష్టం కేసు నమోదయింది. ఈ కేసులో జులై 2న తమ ఎదుట హాజరుకావాలని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు రాహుల్ గాంధీని కోరింది. సుల్తాన్‌పూర్ జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్, బీజేపీ నేత విజయ్ మిశ్రా ఆగస్టు 4, 2018లో రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు వేశారు. జులై 15న కర్నాటక రాజధాని బెంగళూరులో హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. 2018తో పాటు గత ఏడాది నవంబరు 27న కోర్టు కాంగ్రెస్ నేతను విచారణకు పిలిచింది.

పిన్నెల్లి అరెస్ట్

ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు

ఆ తర్వాత కొద్దిగంటల్లోనే అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి : మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు. ఎన్నికల సమయంలో పాల్పడిన నేరాలకు సంబంధించి హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పిన్నెల్లి ఇంతకాలం అరెస్టు కాలేదు. బుధవారం కూడా ఆయన మరోసారి ప్రయత్నించారు. కానీ హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్లను కొట్టివేయడంతో పోలీసులు వెంటనే ఆయనను నరసరావుపేటలో అదుపులోకి తీసుకుని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మే 13న పోలింగ్ సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి వీరంగం సృష్టించారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎం ధ్వంసం చేశారు. బయటకు వస్తున్న సమయంలో చెరుకూరి నాగశిరోమణి అనే మహిళ ఇదేం పని అని నిలదీయటంతో ఆమెను తీవ్రంగా హెచ్చరిస్తూ దుర్భాషలాడారు. దీనిపై రెంటచింతల పోలీసులు 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం చేయడాన్ని అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేశారు. దీనిపై ఎమ్మెల్యే, మరో 15 మందిపై సెక్షన్ 307, 147, 148, 120బీ, 324, రెడ్‌విత్ 149 ఐపీసీ కింద రెంటచింతల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. తనను చంపేయాలని పిన్నెల్లి వైసీపీ శ్రేణులను ఉసిగొల్పినట్టు శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో రామకృష్ణారెడ్డిని ఏ-1గా

- మిగతా 5 లో

బీజేపీ తొండాట

లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

- వరుసగా రెండోసారి ఎన్నిక
- మూజువాణి ఓటింగ్ ద్వారా నిర్ణయం
- బలరామ్ జాకర్ రికార్డు తిరగరాసిన బీజేపీ ఎంపీ
- బిర్లాను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన మోదీ, రాహుల్
- నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్న విపక్షాలు

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది. 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని కోటా పార్లమెంట్ స్థానం నుంచి మూడుసార్లు ఎన్నికైన ఓం బిర్లా... లోక్‌సభ స్పీకర్‌గా రెండోసారి ఎన్నికైన రెండో వ్యక్తి. అంతకు ముందు బలరామ్ జాఖర్ మాత్రమే వరుసగా రెండుసార్లు స్పీకర్ పదవిలో ఉన్నారు. ఆయన 1980 జనవరి నుంచి 1989 డిసెంబరు వరకూ (ఏడు, ఎనిమిదో లోక్‌సభ) స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. మూజవాణి ఓటు ద్వారా స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాను సభాపతి సీటు వద్దకు ప్రధాని నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజులు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. అధికార, విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఎన్డీయే నుంచి ఓం బిర్లా, ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కే సురేశ్ నామినేషన్ దాఖలు చేశారు. మూజువాణి ఓటుతో ఆయన ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. బుధవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే ప్రొటెం స్పీకర్ మిగిలిపోయిన ఏడుగురు ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లాకు మద్దతుగా ప్రధాని నరేంద్రమోదీ తీర్మానం ప్రతిపాదించగా రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బలపర్చారు. ఆ తర్వాత మరికొందరు మంత్రులతోపాటు ఎన్డీయే

- మిగతా 5 లో

ఎమర్జెన్సీపై స్పీకర్ వ్యాఖ్యలు

తీవ్రంగా నిరసించిన విపక్షాలు

కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మరోసారి తన వక్ర బుద్ధిని ప్రదర్శించింది. లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఓం బిర్లా 1975లో నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రస్తావించడం సభలో కలకలం రేపింది.

ప్రతిపక్ష నేత రాహుల్

అధికారికంగా ప్రకటించిన స్పీకర్

న్యూఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీని స్పీకర్ ఓంబిర్లా గుర్తించారు. ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీని గుర్తించాలని లోక్‌సభ సెక్రటేరియట్‌కు కాంగ్రెస్ ప్రతిపాదించిన మరుసటి రోజు ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులకు వేతనాలు, ప్రోత్సాహకాల చట్టం-1977లోని 2వ సెక్షన్ కింద విపక్ష నేతగా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ కాంగ్రెస్ ఎంపీకి గుర్తింపు లభించింది. లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా తిరిగి ఎన్నికయ్యారు. ఆయనను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టేందుకు ప్రధాని మోదీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుతో పాటు విపక్ష నేత హోదాలో రాహుల్ గాంధీ వెళ్లారు. తనకు ఈ హోదా కల్పించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖడ్గేకు రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. 'దేశవ్యాప్తంగా లభించిన అమితాదరణ, ప్రేమానురాగాలు, అభినందనకుగాను

- మిగతా 5 లో

'వలంటీర్ల'పై ఉత్కంఠ

హైకోర్టులో పిటిషన్‌పై వాదనలు

అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: సార్వత్రిక ఎన్నికల ముందు నుంచి వలంటీర్ల పరిస్థితి అయోమయంగా మారింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వలంటీర్ల కొనసాగింపుపై స్పష్టతలేదు. వలంటీర్లను తొలగించాలని ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ కొనసాగింది. దాదాపు 2.60లక్షల మంది వలంటీర్ల నియామకంలో నిబంధనల ఆధారంగా జరగలేదని, రిజర్వేషన్లు పాటించలేదని పిటిషనర్ మనోజ్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. వైసీపీ సానుభూతిపరులను వలంటీర్లుగా నియమించారని తెలిపారు. దీనిపై వాదోపవాదనలు జరగగా, ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే పెన్షన్ల పంపిణీలో వలంటీర్లను ప్రభుత్వం దూరంగా పెట్టింది. జులై 1 నుంచి పెన్షన్లను గ్రామ, వార్డు సచివాలయ శాశ్వత ఉద్యోగులతోనే పంపిణీ చేయించాలని నూతన ప్రభుత్వం నిర్ణయించింది. దీనికితోడుగా అసలు వలంటీర్లనే తొలగించాలంటూ హైకోర్టులో పిటిషన్ వేయడంతో వారికి దిక్కుతోచడం లేదు. దీంతో వలంటీర్ల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. వైసీపీ హయాంలో గ్రామ, వార్డు సచివాయాలకు అనుబంధంగా 2.60లక్షల మంది వలంటీర్లను నియమించి, వారి ద్వారా పెన్షన్లు, సంక్షేమ పథకాల పంపిణీకి, సేవలకు ఉపయోగించింది. పెన్షన్ల పంపిణీలో వలంటీర్ల పాత్ర కీలకంగా నిలిచింది. ఎన్నికల సమయంలో వేలాది మంది వలంటీర్లు వైసీపీ నేతల మాటలతో రాజీనామాలు చేశారు. లక్షన్నరకుపైగా విధుల్లోనే ఉన్నారు. వారికి అప్పటి నుంచి గౌరవ వేతనం రూ.5వేలు పడుతోంది. కూటమి మేనిఫెస్టోలో వలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం ఇస్తామని హామీఇచ్చారు. ఆ హామీకి ఆకర్షితులైన వలంటీర్లు కూటమికి మద్దతిచ్చినట్లుగా చెబుతున్నారు. అధికారంలోకి వచ్చాక వలంటీర్ల సేవలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. దానికితోడు వలంటీర్లను తొలగించాలంటూ హైకోర్టులో పిటిషన్‌పై ఉత్కంఠగా మారింది. రాజీనామా చేసిన వారు, రాజీనామా చేయకుండా విధుల కోసం వేచిస్తున్న వారంతా ప్రభుత్వంపైనే నమ్మకం పెట్టుకున్నారు. హైకోర్టుకు ప్రభుత్వం ఎలాంటి కౌంటర్ ఇస్తుందనే దానిపై వలంటీర్లు ఎదురు చూస్తున్నారు. అసలు వలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అనేదీ ఆసక్తికరంగా మారింది.

ఏపీకి తుపాను

ఉత్తరాంధ్ర, కోస్తాకు భారీ వర్ష సూచన

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం క్రమంగా అల్పపీడనంగా మారడానికి అనుకూల వాతావరణం నెలకొంది. అల్పపీడనంగా మారిన 72 గంటల్లో ఏపీ వైపు కదులుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బంగాళాఖాతం పశ్చిమ- మధ్య వాయవ్య దిశలో దక్షిణ ఒడిశా తీరం వెంబడి ఈ అల్పపీడనం ఏర్పడవచ్చని, దీని ప్రభావంతో ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీగా వర్షం కురిసే అంచనా ఉన్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు

- మిగతా 5 లో

పేదరిక నిర్మూలనకు

కుప్పం నుంచే శ్రీకారం

సీఎం చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-కుప్పం : పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తన సొంత నియోజక వర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తామన్నారు. దీనికోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధానమని తెలిపారు. గత పాలనకు, ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉండబోతోందన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్ద సమావేశాలు, భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పానని అన్నారు. అధికారులు కూడా వేగంగా స్పందించాలని, సమర్థవంతంగా కార్యక్రమాలు ఉండాలని సీఎం సూచించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో

- మిగతా 5 లో

మద్యం కుంభకోణం కేసులో

కేజ్రీవాల్ అరెస్టు

మూడు రోజుల సీబీఐ కస్టడీకి ఢిల్లీ సీఎం

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ బుధవారం అధికారికంగా అరెస్టు చేసింది. ఆప్ అధినేతను ఐదు రోజుల కస్టడీకి కోరింది. అయితే కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ప్రత్యేక న్యాయమూర్తి అమితాబ్ రావత్ మూడు రోజుల కస్టడీకి, అలాగే కేజ్రీవాల్ తన న్యాయవాదిని ప్రతిరోజూ 30 నిమిషాల పాటు కలిసేందుకు అనుమతించారు. తర్వాత సిటీ కోర్టులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారిస్తున్న మద్యం కుంభకోణం మనీ లాండరింగ్ కేసులో తీహార్ జైలు

- మిగతా 5 లో

వైసీపీకి ఊరట

కార్యాలయాల కూల్చివేతపై హైకోర్టు స్టే

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: వైసీపీ కార్యాలయాల కూల్చివేతలపై యథాతథ స్థితికి హైకోర్టు ఆదేశించింది. 10 జిల్లాల కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్ధమైనట్లు వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. వాదనల అనంతరం గురువారం వరకు యథాతథ స్థితి ఉండాలని హైకోర్టు ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం నిబంధనలకు విరుద్ధమంటూ తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయ కట్టడాలను ఏపీ సీఆర్డీఏ అధికారులు ధ్వంసం చేశారు. ఆ తర్వాత అనకాపల్లి, విజయనగరం, పల్నాడు తదితర జిల్లాల్లోని మొత్తం 10 కార్యాలయాలకు నోటీసులిచ్చారు. అనుమతులు లేకుండా జరిగిన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చామని, ప్రభుత్వ ఉత్తర్వులు అందిన తర్వాత పూర్తి సమాచారం ఇస్తానంటూ కోర్టుకు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి పాటించాలని ఆదేశించింది.

ఇదీ లోకం!

వైనాట్? వైనాట్?
అనకుండా ఉండాల్సింది,
ఈ పరిస్థితి దాపురించేది కాదు!

'స్వచ్ఛాంధ్ర' ఖాతా ఖాళీ!

- రూ.2,029 కోట్లలో మిగిలింది రూ.7 కోట్లే
- సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విస్మయం
- నిధుల మళ్లింపుపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతా ఖాళీ అయింది. ఉద్యోగుల ఐదు నెలల జీతాల చెల్లింపుకు సరిపడా నిధులు మిగిలాయి. 2020-21లో రూ.2092.65 కోట్లు ఉంటే ప్రస్తుతం రూ.7 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఈ పరిణామంతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ విస్తుపోయారు. ఆయన బుధవారం మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్‌కున్న నిధులు, వ్యర్థాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపుపై చర్చించారు. 2020-21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేసింది. ఆ ఆర్థిక సంవత్సరం

- మిగతా 5 లో

సంపాదకీయం

అపస్వరం - సుస్వరం

మన పార్లమెంటరీ కార్యకలాపాలు ఇటీవల చాలా సందర్భాలలో రణరంగంగానే కనిపిస్తున్నాయి. ఉభయ పక్షాల వారు సకల విధ యుద్ధ తంత్రాలనూ ప్రయోగించి జరగవలసిన కార్యక్రమాలు జరగకుండా అడ్డు పడగల నైపుణ్యం సంపాదించారు. పోటా పోటీలు, ఎత్తులు పై ఎత్తులు ఉన్నప్పుడు ఏ పక్షం వారికైనా నోరు సంపూర్ణంగా అదుపులో ఉండడం కష్టమే. అందుకే పార్లమెంటులో ఏ సభ్యుడి నోటి నుంచైనా ఉచ్చరించకూడని మాట వెలువడితే దాన్ని పార్లమెంటరీ సంప్రదాయం కాదంటాం. పార్లమెంటరీ మర్యాదలకు విరుద్ధమైన మాటలను కొన్నింటిని కూర్చి ఆ మధ్యలో ఒక జాబితా కూడా విడుదల చేశారు. సభ్యులు ఈ మాటలను తమ ప్రసంగాల సమయంలో నివారించాలన్నది అసలు ఉద్దేశం. ఈ జాబితా మర్యాద పూర్వకమైన భాషకే పరిమితం అయింది. నిఘంటువుల ప్రకారం అపశబ్దం అంటే లక్షణ, వ్యాకరణ విరుద్ధమైన పదాలు అని శబ్దరత్నాకరం వివరిస్తోంది. శిష్ట వ్యవహారంలోలేని పదాలను సైతం శబ్ద రత్నాకరం అపశబ్దాల జాబితాలోకి తోసేసింది. సంగీత పరిభాషలో చెప్పాలంటే ఇలాంటి మాటలను అపస్వరాలు అంటారు. దీనికి విరుద్ధంగా ఉండేవి సంగీతంలో అయితే సుస్వరాలు. పార్లమెంటు అంటే ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధుల సభ కనక వారు మర్యాదగా మెలగుతారన్న నమ్మకం ఉంటుంది. ఆ నమ్మకం గుడ్డిదని అనేక సందర్భాలలో రుజువు అవుతూనే ఉంటుంది. అందుకే పార్లమెంటులో వాడకూడని మాటల జాబితా రూపొందించారు. అయితే ఇది మర్యాదకు మాత్రమే సంబంధించింది. దశాబ్దాల తరబడి మన విధానంలో భాగమైన కొన్ని అంశాలను పార్లమెంటు వేదిక మీంచి ప్రయోగించడం సభా మర్యాదను ధిక్కరించడమేనని, పార్లమెంటరీ పరిభాష పరుధుల్ని ఉల్లంఘించడమేనని 18వ లోకసభ తొలిరోజు సమావేశంలో రుజువైపోయింది. అయిదుసార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన మజ్లిస్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణం స్వీకరించిన తరవాత జై భీం, జై తెలంగాణ, జై పలస్తీనా అన్నారు. ఇందులో జై పలస్తీనా అన్న నినాదం చాలా మందికి, ముఖ్యంగా ముస్లింల పేరెత్తితేనే శివాలూగిపోయే బీజేపీ సభ్యులకు అది పార్లమెంటరీ మర్యాదకు భంగం కలిగించే అపశబ్దంగా వినిపించింది. అసదుద్దీన్ ఒవైసీ ప్రమాణం స్వీకరించి, ఈ నినాదాలు చేసేటప్పుడు ప్రోటెం స్పీకర్‌కు సహాయకుడిగా నియుక్తుడైన రాధా మోహన్ సింగ్ సభాధ్యక్షుడి స్థానంలో ఉన్నారు. ఒవైసీ నినాదాలపై గొడవ మొదలవగానే ప్రోటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ తన స్థానంలోకి వచ్చారు. ఒకవేళ ఒవైసీ నినాదాలు వివాదాస్పదమైనవి అయితే వాటిని సభ రికార్డుల నుంచి తొలగిస్తామని రాధామోహన్ సింగ్ హామీ ఇచ్చేశారు. మహతాబ్ తన స్థానంలోకి రాగానే సభ్యులు కేవలం ప్రమాణం మాత్రమే స్వీకరించాలని, అది మాత్రమే రికార్డులలోకి వెళ్తుందని స్పష్టం చేశారు. ఆయన చెప్పిన మాటలో తప్పులేదు. సాధారణంగా సభ్యులు ఎప్పుడైనా నోరు జారితే, లేదా ఉద్దేశ పూర్వకంగానే సభా నిబంధనలకు విరుద్ధమైన మాటలు మాట్లాడితే సభాపతి రికార్డులను పరిశీలించి రికార్డులలోంచి తొలగించవలసిన మాటలను తీసేస్తుంటారు. ఈ మధ్య కాలంలో మాటల్నే కాదు, వాక్యాలనే కాదు, పేరాలకు పేరాలే రికార్డుల నుంచి తొలగించాలని ప్రభుత్వానికి అత్యంత విధేయులుగా మెలిగే ఓం బిర్లా లాంటి వారు ఆదేశిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ఆయనే స్పీకర్ గా ఎన్నికయ్యారు. ఇలాంటి దోష ప్రకరణాల జాబితా అంటే ప్రతిపక్షాలు మాట్లాడిన అంశాలను రికార్డుల్లోకి ఎక్కకుండా గట్టిగా కాపలా కాసే బాధ్యతను ఓం బిర్లా తీసుకుంటారన్న "భరోసా"తో ఉండవచ్చు.

అసదుద్దీన్ ఒవైసీ "జై పలస్తీనా" అనడం ఇంతవరకు మనం అనుసరించిన విదేశాంగ విధానానికి ఏ రకంగా విఘాతం కలిగిస్తుందో సభాధ్యక్ష స్థానంలో ఉన్న రాధా మోహన్ సింగ్ కానీ, ముస్లింల విషయంలో నిత్య జాగరూకంగా ఉండే కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కానీ చెప్పనే లేదు. కానీ "ఒవైసీ నినాదం ముమ్మాటికీ తప్పే" అని తేల్చేశారు. కిషన్ రెడ్డి లాంటి వారి దృష్టి మాత్రమే పాక్షికమైంది కాదు. వారూ సకల విషయాలను హిందూ-ముస్లిం కళ్లద్దాలలోంచి చూడగలరు. ఒవైసీ "జై పలస్తీనా" అని నినదించడంలో తప్పేమిటో తెలియదు. దశాబ్దాల కిందటి నుంచి పలస్తీనా పోరాటానికి మద్దతు ఇవ్వడం, తీవ్రవాద రాజ్యంగా వ్యవహరించే ఇజ్రాయిల్‌ను ఎదిరించడం మన విదేశాంగ విధానంలో భాగం. ఈ విధానాన్ని మోదీ అధికారంలోకి వచ్చాక అధికారికంగా మార్చలేదు కానీ ఆచరణలో మార్చారు. అందుకే "పలస్తీనా" మాట వింటేనే కిషన్ రెడ్డి మొదలైన వారికి ఒంటి నిండా తేళ్లు జెర్రులు పాకుతాయి. వారి కర్ణేంద్రియాలకు పాక్షిక వినికిడి శక్తి మాత్రమే ఉన్నట్టుంది. జై పలస్తీనా అనడం నిబంధనలకు విరుద్ధమట. ఈ దేశంలో ఉంటూ భారత్ మాతాకి జై అనడానికి నిరాకరించే వారు జై పలస్తీనా అంటున్నారని కిషన్ రెడ్డి తెగ బాధపడి పోయారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని కూడా తేల్చేశారు. అధికార పక్షానికి నచ్చనిదల్లా జరూరుగా రాజ్యాంగ విరుద్ధం అయిపోయేంత వేగంగా అభివృద్ధి రథ చక్రాలు తిరుగుతున్నాయి. జి. కిషన్ రెడ్డి నోటితోనే ఒవైసీని విమర్శించారు. కానీ బరేలీ నుంచి ఎన్నికైన బీజేపీ సభ్యుడు ఛత్రపాల్ సింగ్ ఒవైసీకి సమాధానం చెప్పారు. ఆయన ప్రమాణ స్వీకరించిన తరవాత "జై హిందు రాష్ట్ర" అన్నారు. ఇక్కడే తేడా గమనించాలి. దశాబ్దాలుగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానానికి అనుగుణంగా నెత్తురోడుతున్న పలస్తీనియన్ల అనంత విషాద గాథకు ఒవైసీ నినాద రూపం ఇస్తే ఛత్రపాల్ సింగ్ "జై హిందు రాష్ట్ర" అనడం ద్వారా బీజేపీ రహస్య ఎజెండాను మరోసారి బట్టబయలు చేశారు. ప్రమాణం స్వీకరించిన తరవాత ఏదో ఓ నినాదం చేయడం ఈ మధ్య కాలంలో ఫ్యాషన్ అయిపోయింది. జై హిందు రాష్ట్ర అని నినదించడం రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్ష "ఇండియా" ఐక్య సంఘటన సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అఖిలేశ్ యాదవ్ ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధం అని గుర్తు చేశారు. కానీ ఘనత వహించిన బీజేపీ సభ్యుల దృష్టిలో మన సుదీర్ఘ విదేశాంగ విధానంలో భాగమైన పలస్తీనా పేరెత్తడమే అపశబ్దంగా తయారైంది. బీజేపీ ఎంపీలు చిత్ర విచిత్రమైన నినాదాలు చేశారు. గజియాబాద్ నుంచి ఎన్నికైన అతుల్ గర్గ్ ఏకంగా " నరేంద్ర మోదీ జిందాబాద్" అన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తంచేస్తే ఆయన వీరోచితంగా మళ్లీ వేదిక మీదకు వచ్చి "డా. హెడ్గెవార్ జిందాబాద్" అని కూడా నినదించి అధికార పక్ష ధోరణిని అనుమానానికి అవకాశం లేకుండా వ్యక్తం చేశారు. అనేక మంది తెలుగు దేశం నాయకులు జై తెలుగు దేశం, తెలంగాణ నాయకులు జై తెలంగాణ అనడం ఎవరికీ అభ్యంతరకరం కాలేదు. రాహుల్ తో సహా కొంత మంది రాజ్యాంగ ప్రతిని చేతబూని ప్రమాణం చేశారు. సర్వ జనామోదిత పలస్తీనాకు మద్దతు తెలపడం మోదీ ఏలుబడిలో అపశబ్దం అయిపోయింది. హిందూ రాష్ట్ర సుస్వరం అయిపోయింది. ఇదీ మన ప్రస్థానంలోని వైపరీత్యం.

నిజం చెప్పినందుకు అసాంజే క్షోభ

పద్నాలుగేళ్ల పాటు బ్రిటన్, అమెరికా ప్రభుత్వాల పీడనకు గురైన వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియస్ అసాంజే ఎట్టకేలకు స్వేచ్ఛా జీవి కాబోతున్నాడు. ఆయన ఒక ప్రైవేటు విమానంలో పసిఫిక్ మహాసముద్రం మధ్యలోని అమెరికా భూభాగం నుంచి ఆస్ట్రేలియాకు బయలు దేరాడు. ఈ ప్రయాణానికి ఆయనకు పది లక్షల డాలర్లు ఖర్చు అవుతాయి. అంత డబ్బు భరించే ఆర్థిక స్తోమత ఆయనకు లేదు. కానీ ఆయన కుటుంబం సభ్యులు జనం దగ్గర విరాళాలు వసూలు చేసి ఆయన విమాన ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వాల బండారం బయట పెట్టినందుకు ఇంత సుదీర్ఘకాలం వేదన అనుభవించిన పత్రికా రచయిత మరొకరు లేకపోవచ్చు. న్యాయబద్ధంగా వ్యవహరిస్తాం అని చెప్పుకునే అమెరికా ప్రభుత్వ అవకతవకలను సాక్ష్యాధారాలతో సహా బయట పెట్టినందుకు ఆయన ఇంత పీడన, వేదన భరించవలసి వచ్చింది.

స్వేచ్ఛా జీవి కావడానికి ఆయన ఒక నేరం చేశానని అంగీకరిస్తే తప్ప విడుదల సాధ్యం కాలేదు. 1917 నాటి కాలదోషం పట్టిన అమెరికా గూఢచార చట్టం ప్రకారం ఆయన మీద నిరాధారమైన ఆరోపణలు మోపారు. యాభై రెండేళ్ల అసాంజే ఈ నేరం చేసినట్టు ఒప్పుకోవలసి వచ్చింది. తాను పొరపాటు చేసినట్టు ఒప్పుకోక తప్పలేదు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి పాశ్చాత్య దేశాలు ఎంత క్రూరంగా ప్రవర్తించగలవో అసాంజే ఉదంతం రుజువు చేస్తోంది. అసాంజే ఎంత దుర్భరమైన పరిస్థితుల్లో ఇంగ్లాండ్‌లోని అత్యంత భద్రతగల బెల్మార్ష్ జైలులో అయిదేళ్ల రెండు నెలలు ఉండాల్సి వచ్చిందో డా.నిల్స్ మెల్జర్ "ది త్రయల్ ఆఫ్ జూలియస్ అసాంజే" గ్రంథంలో వివరించారు. రెండు మీటర్ల వెడల్పు, మూడు మీటర్ల పొడవు ఉన్న చిన్న జైలు

ఒకే ఒక్కడు

గదిలో ఆయన ఏకాంత జీవితం గడపవలసి వచ్చింది. అందువల్ల ఆయన మానసిక స్థితితోపాటు శారీరకంగా కుంగి పోవాల్సి వచ్చింది. అసాంజేను చిత్రహింసలు పెట్టిన తీరు గమనిస్తే ఇటలీ ఫాసిస్టు పాలకుడు ముస్సోలినీ ప్రసిద్ధ మార్క్సిస్టు మేధావి గ్రాంసీ మెదడు పని చేయకుండా చూడాలని జైలు సిబ్బందిని ఆదేశించిన కిరాతక వైనం గుర్తొస్తుంది. బెల్మార్ష్ జైలులో ఉండడానికి ముందు అసాంజే లండన్‌లోని ఈక్వెడార్ రాయబార కార్యాలయంలో నిర్బంధ జీవితం గడపవలసి వచ్చింది. బయటకు అడుగుపెడ్తే ఎవరు ఎప్పుడు చంపేస్తారోనన్న భయం పీడించింది. ఆ తరవాత ఆయనను అరెస్టుచేసి అమెరికా పంపించారు. ఆయనగనక ఇప్పుడు విడుదల కాకపోతే 175 ఏళ్ల పాటు జైలు శిక్ష పడేది. నిర్భీతిగా పత్రికా రచన కొనసాగించడమే ఆయన చేసిన నేరం. ఇప్పటికైనా అసాంజే విడుదలయ్యే వారు కాదు. అమెరికాలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అందువల్ల బైడెన్ ప్రభుత్వం మానవ హక్కుల విషయంలో తాము కడిగిన ముత్యం లాంటి వాళ్లమని ప్రపంచాన్ని నమ్మించడానికి మాత్రమే విడుదల చేసింది. ఇప్పటికే పలస్తీనియన్ల మీద ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న అమానుష యుద్ధానికి మద్దతు ఇస్తున్నందుకు అమెరికా బోలెడు విమర్శలు ఎదుర్కొంటోంది. తాను చట్ట విరుద్ధంగా సమాచారం సేకరించినట్టు అంగీకరిస్తే వదిలేస్తామని గత 24వ తేదీన అమెరికా న్యాయ మంత్రిత్వశాఖ బేరం పెట్టింది. దీని ప్రకారం అమెరికా అసాంజేకు అయిదేళ్ల జైలు శిక్ష విధించవచ్చు. కాని ఆయన బెల్మార్ష్ జైలులో శిక్ష అనుభవించినందువల్ల ఆ కాలాన్ని శిక్ష అనుభవించినట్టు భావించి "దయ" చూపారు. అందుకే ప్రసిద్ధ రచయిత్రి అరుంధతీ రాయ్ అసాంజేను నెలవు వదిలిన పక్షిగా అభివర్ణించారు. ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల అకృత్యాలను అసాంజే బహిర్గతం చేసిన ఉదంతం అసాధారణమైంది. దానికి ఆయన ఎవరూ చెల్లించని మూల్యం చెల్లించవలసి వచ్చింది. 2006లో ఆయన వికీలీక్స్ ప్రారంభించి నప్పటి నుంచి ఇలాంటి అకృత్యాలను బయటపెట్టే పనిలోనే ఉన్నారు. అమెరికా శ్వేతసౌధం దాచేసిన నిజాలను వెల్లడించారు. ఇవి ఒక ప్రభుత్వానికి పరిమితమైనవి కావు. ఇరాకీ పౌరుల మీద అమెరికా యుద్ధ విమాన పైలెట్ నిర్దాక్షిణ్యంగా ఎలా బాంబుల వర్షం కురిపించాడో అసాంజే వీడియోతో సహా బహిర్గతం చేశారు. దీనికి ఇరాక్, అఫ్ఘనిస్థాన్‌కు సంబంధించిన అనేక రహస్య పత్రాలను వెలికి తీశాడు. అమెరికా దాడిలో రాయిటర్స్ పత్రికా రచయిత మరణించిన వాస్తవాన్ని అసాంజే బయట పెట్టాడు. గౌటెనామా బేలో 15,000 వేలమంది పౌరుల ప్రాణాలు బలి తీసుకున్న విషయాన్ని బయటపెట్టారు. అమెరికా గూఢచార సంస్థ నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ జపాన్, జర్మని ప్రభుత్వాల అధికారుల మీద గూఢచర్యం ఎలా కొనసాగించిందో అసాంజే రుజువు చేశారు. వికీలీక్స్ విడుదల చేసే వార్తలను ఇంగ్లాండ్ లోని గార్డియన్, అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ అప్పుడు దర్జాగా వాడుకుని గొప్ప పరిశోధనాత్మక వార్తలు వెలికి తీసినట్టు బుజాలు ఎగురవేశాయి. తీరా అసాంజే చిక్కుల్లో పడ్డప్పుడు ఈ పత్రికలు వాటంగా తప్పించుకున్నాయి. కాడి కింద పడేశాయి. అసాంజే ఒంటరి పోరాటం చేయాల్సి వచ్చింది. అసాంజే మీద నిరాధారంగా లైంగిక అకృత్యాలకు పాల్పడినట్టు స్వీడన్ లో కథ కూడా అల్లి ప్రచారంలో పెట్టారు. అంటే అసాంజే వివిధ ఖండాల్లో శిక్ష, పీడన అనుభవించడమే కాక ఎన్నో దేశాలు మోపిన ఆరోపణలు భరించవలసి వచ్చింది. ఇదంతా కట్టు కథ అని తరవాత ఫారెన్సిక్ దర్యాప్తులో తేలిపోయింది. నిజానికి అసాంజేను అత్యాచారాలకు పాల్పడేవాడిగా చిత్రించడానికి అమెరికా పాలనా కేంద్రమైన వైట్‌హౌజ్, ఇంగ్లాండ్ లోని 10 డౌనింగ్ స్ట్రీట్ ఈ కుట్ర చేశాయి. అసాంజే రష్యా తొత్తు అని, డోనాల్డ్ ట్రంప్ తో కుమ్మక్కై అమెరికా మీద నిందలు వేస్తున్నాడని 2016లో అమెరికా అధ్యక్ష స్థానానికి పోటీపడ్డ హిల్లరీ క్లింటన్ కూడా ఆరోపించారు. ఈ దుష్ప్రచారానికి వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ లాంటి పత్రికలు మరింత ఆజ్యం పోశాయి. ప్రపంచ వ్యాప్తంగా నిష్పక్షపాత పత్రికా రచనకు మద్దతిచ్చేవారు అసాంజేకు అండగా నిలవకపోతే ఆయన జైలు గోడల మధ్య శారీరకంగా కృశించి, మానసికంగా ఎందుకూ కొరగా కుండా తయారై ప్రాణాలు వదలాల్సివచ్చేది. మానవ హక్కుల కార్యకర్తలు, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడిన న్యాయవాదులు, పత్రికా రచయి తలు, మేధావులు అసాంజే మీద జరుగుతున్న దాడిని నిరంతరం వ్యతిరేకించినందువల్లే అసాంజే విడుదల సాధ్యం అయింది. ఆయన ఎదుర్కున్న వేదన స్వేచ్ఛాయుత దేశాలలో వాస్తవ పరిస్థితికి దర్పణం. అయితే ఆ దర్పణం పగిలి పోయింది. అందులో ఆ దేశాల ముఖ చిత్రాలు కకావికలై కనిపిస్తున్నాయి.

– అనన్య వర్మ

రైతులకు కాషాయ దళం అన్యాయం !

ఎం కోటేశ్వరరావు

మూడవసారి నరేంద్రమోదీ ప్రధాని పదవి చేపట్టారు. ఎంతో వేగంగా పని చేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున చేశారు. దానికి పక్కా నిదర్శనం జమ్మూ-కాశ్మీరుకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 370ని ఎంత వేగంగా రద్దు చేశారో దేశం చూసింది. 2019 జూలై చివరి వారంలో అసాధారణ రీతిలో కాశ్మీరులో భద్రతా దళాలను మోహరించారు. ఆగస్టు రెండవ తేదీ శు క్రవారం అమర్‌నాథ్ యాత్రీకులకు ముప్పు ఉందంటూ యాత్ర నిలిపివేయాలని భద్రతా హెచ్చరిక కాశ్మీరు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆదివారం రాష్ట్ర మంతటా 144 సెక్షన్ ప్రకటించారు, ఇంటర్నెట్ నిలిపివేశారు. సోమవారం ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దానికి ముందు అదేరోజు రాష్ట్రపతి ఉత్తర్వు వెలువడింది. వెంటనే మంత్రివర్గ సమావేశం, అనంతరం అదే రోజు దాని మీద రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టారు. సభ్యులకు దాని కాపీలు ఇవ్వలేదు. ఉదయం పదకొండు గంటలకు సభ సమావేశమైతే గంటన్నరలో అంటే 12.30లోగా 57పేజీల పత్రం మీద కావాలంటే సవరణలు ప్రవేశపెట్ట వచ్చంటూ చెప్పారు. వాటిని చదివేందుకు కూడా ఆ సమయం చాలదు. అదే రోజు సభలో ఆమోదం కూడా పొందారు. మరుసటి ఏడాది కరోనాను అవకాశంగా తీసుకొని మూడుసాగు చట్టాలనూ అంతే వేగంగా ఆమోదించి అమలు చేసేందుకు పూనుకున్నారు. వేగంగా పనిచేసే నాయకత్వ ఘనత గురించి నరేంద్రమోదీ భక్తులు, గోదీ మీడియా పండితులను అడిగితే చాంతాడంత జాబితాను మన ముందుంచుతారు. రైతుల మహత్తర ఉద్యమం కారణంగా స్వాతంత్ర్యానంతరం దేశంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను క్షమాపణ చెప్పి మరీ 2021లో ఉపసంహరించుకోవడం కూడా వేగంగా జరిగినట్లే!

ఈ వేగం కోట్లాది మంది రైతులు కోరుతున్న, గతంలో నరేంద్రమోదీ కూడా డిమాండ్ చేసిన కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించేందుకు ఎందుకు లేదు ? రెండు సంవత్సరాల క్రితం ఎంఎస్‌పితో సహా రైతాంగ సమస్యలపై నియమించిన కమిటీ నుంచి ఇంతవరకు తాత్కాలిక నివేదికను కూడా ఎందుకు తెప్పించుకోలేదు ? ఇష్టంలేని పెళ్లికి తలంబ్రాలు పోసినట్లుగా ప్రభుత్వ తీరు ఉంది. మూడు సాగు చట్టాలను 2021 నవంబరులో రద్దు చేసినప్పుడు వెంటనే ఒక కమిటీని వేస్తామన్నారు. వెంటనే అంటే ఎనిమిది నెలలు, 2022 జూలై 12న కమిటీని వేశారు. ఆలస్యం ఎందుకంటే కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల కారణంగా ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదని, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) నుంచి స్పందన కోసం ఎదురుచూడాల్సి రావటం అని వ్యవసాయ మంత్రి సాకులు చెప్పారు. ఆ కమిటీకి నివేదించిన అంశాలు, కమిటీలో ప్రతిపాదించిన వ్యక్తుల పట్ల అభ్యంతరాలు తెలుపుతూ మోర్చా తన ప్రతినిధులను పంపేందుకు తిరస్కరించింది. కేంద్ర ప్రభుత్వం-ఎన్నికల కమిషన్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను అందించాలని సమాచార హక్కు కింద కోరగా అలాంటి రికార్డులు లేవని సమాధానం ఇవ్వటాన్నిబట్టి అసలు బండారం వెల్లడైంది. అంతేకాదు రైతు సంఘాలతో సంప్రదింపుల సమాచారంకూడా లేదని 2023 డిసెంబరు నాలుగవతేదీన మరో సమాచార హక్కు ప్రశ్నకు సమాధానం వచ్చింది. ఇక ప్రభుత్వం నియమించిన కమిటీ తీరుతెన్నులను చూస్తే ఎస్‌కెఎం ఎందుకు బహిష్కరించిందో వివరణ అవసరం లేదు. మొత్తం 29 మంది సభ్యులలో ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ సంస్థలు, కాలేజీల్లో పనిచేసేవారే 18 మంది ఉన్నారు. మిగిలిన పదకొండుమంది అధికారేతర సభ్యులలో ఎస్‌కెఎం నుంచి ముగ్గురిని నియమిస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది. మరో ఎనిమిది మంది అధికారపార్టీ కనుసన్నలలో వ్యవహరించే రైతు ప్రతినిధులే ఉన్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడు సంజయ్ అగర్వాల్. వివాదాస్పద మూడుసాగు చట్టాలను ప్రతిపాదించినపుడు వ్యవసాయశాఖ కార్యదర్శి, మరో సభ్యుడు ఇఫ్‌కో చైర్మన్ దిలీప్, ఇతగాడు గుజరాత్ బీజేపీ మాజీ ఎంపీ. మరొకరు ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ బికెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడైన ప్రమోద్ చౌదరి, ఐదవ సభ్యుడు సయ్యద్ పాషా పటేల్ మహారాష్ట్ర బీజేపీ మాజీ ఎంఎల్‌సి, ఇలా అందరూ గత సాగుచట్టాలను అడ్డంగా సమర్థించిన వారితోనే నింపిన తరువాత ఎస్‌కెఎం గళానికి అవకాశం ఎక్కడ ఉంటుంది. ఇక ఈ కమిటీ తొలి పద్దెనిమిది నెలల కాలంలో 35 సమావేశాలు జరిపినట్లు, ఎప్పుడు నివేదిక సమర్పిస్తుందో చెప్పకుండా పార్లమెంటుకు ప్రభుత్వం జవాబిచ్చింది. ఫిబ్రవరి తరువాత మరో రెండుసార్లు సమావేశమైంది. ఈ కమిటీ అనేక ఉపసంఘాలను ఏర్పాటు చేసింది. వాటి నివేదికలు ఇవ్వాలని కోరినా అందుబాటులో లేవన్నదే ప్రభుత్వ సమాధానం. గతంలో స్వామినాథన్ కమిషన్, తరువాత మోదీ ఏర్పాటు చేసిన 2016 కమిటీ కూడా అనేక అంశాలను చర్చించింది. అందువలన కొత్త కమిటీ చర్చల పేరుతో కాలయాపన తప్ప మరొకటి కాదు. వాటి సిఫార్సులకు వ్యతిరేకంగా మూడు సాగుచట్టాల్లోని అంశాలు ఉన్నాయి. అయినా మోదీ వాటిని ఉపసంహరిస్తూ 2021లో చేసిన ప్రసంగంలో రైతులకు కొత్త ఆశలను రేకెత్తించారు. 2014 ఎన్నికల సమయంలో బీజేపీ చేసిన వాగ్దానానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. 75వ స్వాతంత్ర్యదినోత్సవం (2022) నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని 2016 ఫిబ్రవరి 28 బడ్జెట్ సందర్భంగా మోదీ చెప్పారు. అదే ఏడాది ఏర్పాటుచేసిన అశోక్ దలవాయి కమిటీ 2012-13 ఎన్‌ఎస్‌ఎస్‌ఓ అంచనా ప్రాతిపదికన 2015-2016లో ఒక రైతు రాబడి ఏడాదికి రు.96,703, నెలకు రు.8,058 ఉంటుందని అంచనా వేసి 2022-23నాటికి అది రు.2,71,378-రు.22,610 ఉండాలని, దాన్ని సాధించాలంటే ఏటా 10.4శాతం పెరుగుదల ఉండాలని చెప్పింది. ఇప్పుడు ఎంత ఉందో ఎక్కడా ప్రభుత్వం ప్రకటించలేదు. అయితే 2018-19లో 77 రైతు కుటుంబాల పరిస్థితి అంచనా సర్వే ప్రకారం రాబడుల మొత్తాలు రు.1,22,616-రు.10,218 ఉన్నట్లు తేలింది. ఈ నివేదికను 2021లో విడుదల చేశారు. దీని ప్రకారంచూస్తే వార్షిక పెరుగుదల కేవలం 2.8శాతమే ఉంది. పదేండ్ల పాలనలో సగటు మూడు శాతం కంటే తక్కువ.

అయితే ఏ ప్రాతిపదికన లెక్కించారో చెప్పకుండా కొన్ని పంటలకు 2022 ఆర్థిక సంవత్సరంలో రాబడి రెట్టింపు ఉన్నట్లు ఎస్‌బిఐ పరిశోధనా విభాగం చెప్పిన అంకెలను బీజేపీ పెద్దలు ఊరూవాడా ప్రచారం చేశారు. గోదీ మీడియా దాన్ని ఇంకా ఎక్కువ చేసింది. నిజంగా అంత పెరిగి ఉంటే రైతాంగం ఈ ఎన్నికల్లో అనేక చోట్ల బీజేపీ, దాని మిత్రపక్షాలను ఎందుకు మట్టికరిపించినట్లు ? అనేక చోట్ల రైతులు కనీస మద్దతు ధరలకంటే తక్కువకే అమ్ముకుంటున్నారు. రైతుల రాబడి రెట్టింపు ఎంతవరకు వచ్చిందన్న ప్రశ్నకు 2023 డిసెంబరులో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ స్పందిస్తూ వ్యవసాయం రాష్ట్రాల అంశం గనుక అవి చూసుకుంటాయని దాట వేశారు. మూడుసాగు చట్టాలను రాష్ట్రాలతో సంప్రదించకుండా వాటి ఆమోదం లేకుండా అమలుకు పూనుకున్నప్పుడు ఈ అంశం గుర్తులేదా? రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తిని గమనించి గత ఎన్నికలకు ముందు కొంతమంది రైతులకు నెలకు రు.500, ఏడాదికి ఆరువేల చొప్పున పిఎం కిసాన్ నిధి పేరుతో ఇస్తున్నారు. ఐదేండ్లలో పెరిగిన వ్యవసాయ ఖర్చులతో పోల్చితే ఇది ఏమూలకూ రాదు. ఈ మొత్తాన్ని ఎనిమిది వేలకు పెంచనుందనే లీకులను వదిలి రైతాంగాన్ని మభ్యపెట్టేందుకు చూసింది. ఇప్పుడు దాని గురించి మాట్లాడటం లేదు.

వర్తమాన ఖరీఫ్ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ఇటీవల ప్రకటించింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గతేడాది ఏడు శాతం పెంచగా ఇప్పుడు ఓట్లతో నిమిత్తం లేదు గనుక 5.4శాతం మాత్రమే పెంచారు. తాజా ఎన్నికల్లో 159 గ్రామీణ నియోజకవర్గాలలో ఓడిపోయిన బీజేపీ దాన్నుంచి ఎలాంటి పాఠం నేర్చుకోలేదన్న సంయుక్త కిసాన్ మోర్చా వ్యాఖ్యను గమనించాలి. ఈ సందర్భంగా పదేండ్ల యూపీఏ పాలనలో పెరిగింది ఎంత, రాబడిని రెట్టింపు చేస్తామన్న నరేంద్రమోదీ ఎంత పెంచారు అన్నది మీడియాలో చర్చకు వచ్చింది. దీన్ని గోదీ మీడియా మూసిపెట్టేందుకు చూసింది. ప్రభుత్వ సమాచారం ప్రకారమే మచ్చుకు సోయాబీన్‌కు గత పాలకులు, 175, పత్తికి 115శాతం పెంచగా, మోదీ పదేండ్లలో 80,79శాతాల చొప్పునే పెంచారు.

పాలనలో ప్రజాభిప్రాయమే మిన్న

సుంకవల్లి సత్తిరాజు

ప్రజాస్వామంలో అధికారం శాశ్వతం కాదన్న సత్యాన్ని ఇటీవల జరిగిన ఎన్నికలు మరో మారు చాటి చెప్పాయి. ప్రజాభీష్టానికి తలొగ్గాలని, ప్రజలే ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలని ఈ ఎన్నికల ద్వారా సుస్పష్టమైంది. కొన్ని పార్టీలను అధికారానికి దూరంచేసి, మరికొన్ని పార్టీలకు మెజారిటీలను తగ్గించడం ద్వారా భారతీయులు తమ ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిధ్వనింప చేసారు. అహంకారం, నియంతృత్వం ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధం. ఈ రెండు అవలక్షణాలు రాజకీయాల్లోకి చాప కింద నీరులా వచ్చి చేరాయి. తత్ఫలితంగానే రాజకీయం ఒక రణరంగంగా పరివర్తన చెందింది. పదవులు శాశ్వతమని భ్రమించి, ప్రత్యర్థులను వేధించడం వలన జరిగే పరిణామాలు ప్రజా జీవితంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. శతాబ్దాల తరబడి సాగిన పరాయి పాలకుల ఏలుబడిలో నలిగి నుజ్జయిన భారతీయుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎంతో మంది మహనీయుల స్వార్థమెరుగని సుదీర్ఘ పోరాటాల ఫలితంగా తిరిగి ఊపిరి పోసుకున్నాయి. మన ఊపిరి కోసం తమ ఊపిరిని ఉరికంబ మెక్కించిన వీరుల త్యాగాలకు ప్రతిరూపమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. అయితే నాటి వీరులు మన కందించిన పోరాట స్ఫూర్తి ఏమైపోతున్నదని ప్రశ్నించుకుంటే రాజకీయ రావణకాష్ఠంలో దగ్ధమై పోతున్నదని సమాధానం వస్తుంది. వర్తమాన రాజకీయాలు హుందాతనం కోల్పోతున్నాయి. ప్రశాంతంగా సాగవలసిన ప్రజాజీవితాలు రాజకీయ రంగు పులుముకుంటున్నాయి. రాజకీయాలు ప్రజలమధ్య కార్చిచ్చు రగిలిస్తున్నాయి. రాజకీయాల పేరుతో ప్రజలు కుల, మత, ప్రాంత వర్గాలుగా విడిపోతున్నారు. అయితే ఎక్కడో ఒక చోట ప్రజాస్వామ్య స్ఫూర్తి అగుపిస్తున్నది. ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం కాకుండా పోరాటం జరుగుతున్న భావన కలుగుతున్నది. ప్రజా చైతన్యం పెల్లుబికి, రాజకీయాలు శాశ్వతం కాదని, అధికారం ప్రజల విచక్షణపై ఆధారపడి ఉంటుందన్న సత్యాన్ని నిరూపిస్తున్నాయి. ప్రజలు బానిసలు కారని, పాలకులు ప్రజాస్వామ్యాన్ని హరిస్తే ప్రజలు ఎదురు తిరిగి, తమ ఓటుహక్కు ద్వారా గుణపాఠం చెబుతారనే సత్యాన్ని పాలకులు గుర్తించాలి. ఎంతో మంది నాయకులు ఈ దేశాన్ని పాలించారు, పాలిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజాభీష్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే, అలాంటి వారిని ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా మార్చగలిగే ప్రజాస్వామ్య వ్యవస్థలో మనమున్నాం. అయినప్పటికీ అధికారం శాశ్వతమని భ్రమించే ధోరణి మాత్రం రాజకీయాల్లో కొనసాగుతూనే ఉంది. ఐదేళ్లు, పదేళ్లు భరించి, ప్రజలు పాలకులను మార్చేస్తున్నారు. ఒక్కోసారి మెజారిటీ ని తగ్గించి పాలకుల దూకుడుకు పగ్గమేస్తున్నారు. ఇటీవల జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల ప్రదేశ్, సిక్కిం శాసన సభలకు జరిగిన ఎన్నికలు భారతీయుల ప్రజాస్వామ్య స్ఫూర్తిని, పోరాట పటిమను ప్రతిబింబింప చేసాయి. ఓటు వేయడానికి ఆసక్తి చూపని పరిస్థితుల్లో ఇటీవల ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో పెరిగిన ఓటింగ్ శాతం రికార్డు సృష్టించింది. భారత దేశంలో జరిగిన సార్వత్రిక



ఎన్నికల్లో 64 కోట్ల మందికి పైగా ఓటు హక్కు వినియోగించుకుని ప్రపంచ రికార్డును సృష్టించారు. ఎన్నికల ఫలితాలు కూడా అధికారం శాశ్వతమని భ్రమించిన నాయకులకు కనువిప్పు కలిగించాయని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఎంతోమంది నాయకుల ఆశలను తల్ల క్రిందులు చేసాయి. ప్రజాభీష్టాన్ని గౌరవించని పాలకులను ఇంటికి సాగనంపాయి. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రజాతీర్పు పాలకులకు వ్యతిరేకంగా రావడం, సంస్కరణ వాదిగా పేరొందిన దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జైలు పాలైనప్పటికీ, ప్రజల్లో అంతగా సానుభూతి కానరాకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల విచక్షణాశైలిని సూచిస్తున్నది. ప్రజల నాడిని సరిగ్గా అంచనా వేయని సర్వే సంస్థల విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతున్నది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఒకటి రెండు సర్వే సంస్థలు కచ్చితమైన గణాంకాలను ప్రకటించడం విశేషం. ఏది ఏమైనప్పటికీ తప్పుడు గణాంకాలతో ప్రజలను బెట్టింగులకు పురిగొల్పి, లక్షలు, కోట్లు నష్ట పోయేలా, ఆస్తులు కోల్పోయేలా చేస్తూ, జీవితాలను తల్లకిందులు చేస్తున్న సర్వే సంస్థలపై చర్యలు తీసుకోవాలి. భారత దేశంలో ఏడుదశల్లో సుదీర్ఘంగా సాగిన ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఉత్కంఠతను రేకెత్తించింది. ఇ.వి.ఎం లలో నిక్షిప్తమైన ప్రజాభిప్రాయం బహిర్గతం కావడానికి చాలా రోజులు వేచి చూడవలసి వచ్చింది. పాలకులుతమ ప్రయోజనం కోసమే ఏడు దశల్లో ఎన్నికలు జరిపారని ప్రజలు తెలుసుకుని తగు విధంగా స్పందించారు.

- సెల్: 9704903463

శక్తిమంతమైన కమ్యూనిస్టు
ఉద్యమ నిర్మాణం ఇటలీకి అవశ్యం

కమ్యూనిస్ట్ ఫ్రంట్ ప్రకటన

రోమ్: ఇటలీకి నిజమైన కమ్యూనిస్టు పార్టీ అవసరమని, శక్తిమంతమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికిగాను ఈనెల 30న కొత్త కార్యాచరణను ప్రకటిస్తామని కమ్యూనిస్ట్ ఫోరం (ఫ్రంటె కమ్యూనిస్టా) ఒక ప్రకటన చేసింది. ఫ్రంట్ ఆఫ్ కమ్యూనిస్ట్ యూత్ (ఫ్రంటే డెల్లా జియోవెంటు కమ్యూనిస్టా-ఎఫ్‌జీసీ)తో కలిసి మిలిటెంట్-కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం దిశగా సాగనున్నట్లు తెలిపింది. 'ఇటలీలో నిజమైన లెఫ్ట్ లోపించింది. పీడీ (పార్టిటో డెమొక్రటికో) గురించిగానీ దాని అనుబంధ సంఘాల గురించిగానీ మాట్లాడటం లేదు. లక్షల మంది కార్మికులు, యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, అణగారిన వర్గాలకు అవసరమైనదే చెబుతున్నాం. ఆధునిక కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాన్ని ప్రతిపాదిస్తున్నాం. కాలానుగుణమైన ఉద్యమ కార్యాచరణ, యుద్ధాలు, సంక్షోభాలకు దీటైన నిజమైన రాజకీయ శక్తి కావాలని చెబుతున్నాం.'గొప్ప కమ్యూనిస్టు పార్టీ లేకుండా పోటీగానీ విజయంగానీ సాధ్యం కాదు' అని కమ్యూనిస్ట్ ఫ్రంట్ (ఎఫ్‌సీ), కమ్యూనిస్ట్ యూత్ ఫ్రంట్ (ఎఫ్‌జీసీ) ప్రకటన పిలుపునిచ్చింది.

స్వీడన్‌లో ఎర్ర బావుటా

స్టాక్‌హోమ్: స్వీడన్ కమ్యూనిస్టు పార్టీ (ఎస్‌కేపీ) ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత ప్రదర్శన ఇవ్వగలిగిందని ఆ పార్టీ నేత ఆండ్రియాస్ సోరెన్‌సెన్ ఒక ప్రకటన చేశారు. 25ఏళ్ల తర్వాత ఇది సాధ్యమైనట్లు చెప్పారు. 'దేశంలోని అన్ని ప్రాంతాల్లో పార్టీ రాణించింది. కొత్త ఓటర్లను ఆకర్షించింది. కమ్యూనిజం చచ్చిపోలేదని, తిరిగి పుంజుకునేలా అనువైన నేల దీనికి లభించిందని ఈ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైంది. సీడెన్ ఎన్నికల ప్రక్రియలో చిన్న పార్టీలకు ఆదరణ లభించలేదు. మా పార్టీ బ్యాలెట్లను దేశంలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రానికి వెళ్లి చేరవేయాల్సి బాధ్యత మాపైనే ఉంటుంది. చిన్న పార్టీలు ఈ ప్రక్రియ కోసం చాలా వనరులను వెచ్చించాల్సి వస్తుంది. లేకపోతే నిజమైన రాజకీయ పనికి అవి వినియోగపడుతాయి. ఇదే క్రమంలో మా బ్యాలెట్లను మాయం చేసేందుకు, తారుమారు చేసేందుకు ఆస్కారం ఉంటుంది. అలా జరిగితే మళ్లీ కొత్త బ్యాలెట్లు మేమే తీసుకెళ్లాలి. మాకు ప్రతి ఓటు ఎంతో విలువైనది. స్వీడిష్ ఎన్నికల వ్యవస్థ అప్రజాస్వామికమైనది. బడా పార్టీల కోసం రూపొందించినది.నీ వాస్తవాన్ని తోసిపుచ్చలేము. ఎన్ని కష్టాలు వచ్చినా, అవరోధాలు ఎదురైనా ఈ సారి ఎన్నికల్లో మేము చేయగలిగినదంతా చేశాం. చాలా కాలం తర్వాత ప్రతి ఓటరును చేరుకోగలిగాం. అందుకే 25 ఏళ్ల తర్వాత పార్టీ అద్భుత ప్రదర్శన ఇవ్వగలిగిందని చెప్పగలం' అని ఆండ్రియాస్ సోరెన్‌సెన్ వెల్లడించారు.

అధ్యక్ష అభ్యర్థి మార్కెజ్‌కు మద్దతిస్తాం

వెనిజులా కమ్యూనిస్టు పార్టీ ప్రకటన

కారకస్: వెనిజులా అధ్యక్ష అభ్యర్థి ఎన్రిక్ మార్కెజ్‌కు మద్దతిస్తున్నట్లు వెనిజులా కమ్యూనిస్టు పార్టీ (పీసీవీ) ప్రకటించింది. 16వ జాతీయ సదస్సు మూడవ దశ ముగిసిన తర్వాత పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఆస్కార్ ఫిగెరే ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. ఈనెల 28న జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో కమ్యూనిస్టులు అనుసరించే వ్యూహాలపై ఈ సదస్సు చర్చించింది. వెనిజులా కమ్యూనిస్టుల మద్దతు లభించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు మార్కెజ్ వెల్లడించారు. వెనిజులా చరిత్రలో కీలకమైన పార్టీ తన వెంట నిలవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్మికులతో కలిసి దేశాన్ని పునఃనిర్మిద్దామంటూ పిలుపునిచ్చారు. కలిసి ముందుకెళదామని, ఐక్యతా భావంతో పనిచేద్దామని, సహనశీల దేశాన్ని నిర్మిద్దామని ఆకాంక్షించారు.

గాజా నుంచి ఇజ్రాయిల్ నిష్క్రమించాలి: హమాస్

జెరూసలేం: గాజా నుంచి ఇజ్రాయిల్ పూర్తి ఉపసంహరణకు హమాస్ మరోమారు డిమాండ్ చేసింది. ఇది జరగకుండా కాల్పుల విరమణ కోసం చేసే ప్రతిపాదన ఏదీ కూడా తమకు ఆమోదయోగ్యం కాదని హమాస్ పొలిట్ బ్యూరో అధిపతి ఇస్మాయిల్ హనీయే స్పష్టంచేశారు. 'హమాస్ చాలా అవకాశాలు ఇచ్చింది... కాల్పుల విరమణ ప్రతిపాదనలకు అంగీకరించింది. ఇజ్రాయిల్ పూర్తిస్థాయిలో గాజా స్ట్రిప్ నుంచి నిష్క్రమించాలి' అని ఇజ్రాయిల్ వైమానిక దాడిలో తన కుటుంబానికి చెందిన అనేక మంది చనిపోవడంతో ఇజ్రాయిల్ ఈ ప్రకటన చేశారు. పూర్తిస్థాయిలో కాల్పుల విరమణ, సహాయ సామాగ్రి సరఫరాతో పాటు గాజా ప్రజలకు నిత్యావసరాలు అందేదుకు అంతర్జాతీయ మద్దతును కోరారు. గాజా భవిష్యత్ గురించి నిర్ణయాన్ని పాలస్తీనియన్లు తీసుకోవాలన్నారు. ఇజ్రాయిల్ లేక ఇంకెవ్వరికి ఇందులో జోక్యం చేసుకునే హక్కు లేదని స్పష్టంచేశారు. అల్ షాతిలోని ఇస్మాయిల్ నివాసంపై ఇజ్రాయిల్ వైమానిక దాడి చేసినట్లు మంగళవారం ఉదయం పలస్తీనా భద్రతా వర్గాలు తెలిపాయి. ఈ ఘటనలో హనియే సోదరితో సహా 10 మంది చనిపోయారని, అనేకమంది కుటుంబ సభ్యులు శిథిలాల కింద చిక్కుకున్నారని పేర్కొన్నాయి. 'నా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం వల్ల మా ప్రతిఘటనా వైఖరి మారుతుందని ఇజ్రాయిల్ అనుకుంటే అది భ్రమే మాత్రమే' అంటూ ఇస్మాయిల్ తేల్చిచెప్పారు.

ప్రతిపక్ష నేత రాహుల్

(మూడోపేజీ తరువాయి)

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ నేతలతో పాటు 'బబ్బర్‌షేర్' కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. మనం కలిసికట్టుగా ప్రతి ఒక్క భారతీయుడి గొంతుకను పార్లమెంటులో వినిపిద్దాం. రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం, ఎన్‌డీఏ ప్రభుత్వ జవాబుదారీతనాన్ని ప్రశ్నిద్దాం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ఏపీకి తుపాను

(మూడోపేజీ తరువాయి)

వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం వెల్లడించింది. 29వ తేదీ వరకు చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. కొద్దిరోజులుగా నైరుతి రుతుపవనాలు మందగించాయి. సముద్ర ఉపరితలం మీదుగా వ్యతిరేక దిశలో వీస్తున్న బలమైన గాలుల వల్ల అవి కదలట్లేదని వాతావరణశాఖ నిపుణులు తెలిపారు. నైరుతి రుతుపవనాల వల్ల సంభవించిన లోటు వర్షాన్ని ఈ అల్పపీడనం భర్తీ చేయొచ్చని అధికారులు అంచనా వేశారు.

పిన్నెల్లి అరెస్ట్

(మూడోపేజీ తరువాయి)

చేర్చారు. దాడి చేసిన ఎమ్మెల్యే అనుచరులు చింతా సుబ్బారావు, మరికొందరిని కేసులో చేర్చారు. అలాగే మే 14న పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో అలజడి సృష్టించారు. రౌడీమూకలతో టీడీపీ కార్యాలయంపై దాడిచేశారు. ఫర్నీచర్ ధ్వంసం చేసి టీడీపీ సానుభూతిపరులపై దాడులు చేస్తూ ఆస్తుల విధ్వంసానికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన సీఐ నారాయణస్వామిపై దాడి చేయడంతో ఆయన గాయపడ్డారు. దీనిపై వీఆర్వో ఫిర్యాదు మేరకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మరికొందరిపై సెక్షన్ 307, 332, 143, 147, 324, 149 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులకు సంబంధించి తనను అరెస్టు చేస్తారనే భయంతో పిన్నెల్లి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా జూన్ 4న ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏజెంట్ల నియామకానికి ఇబ్బంది లేకుండా ఆయనకు అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చింది. అయితే నంబూరి శేషగిరిరావు దీనిపై సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. పిన్నెల్లిని అరెస్టు చేయకపోవటంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు వెంటనే తగిన ఆదేశాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టులో పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ఆ తర్వాత విచారణకు వచ్చినా తీర్పు రిజర్వ్ చేసి ఉంచారు. బుధవారం బెయిల్ పిటిషన్లు కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాలుగు పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేయడంతో పిన్నెల్లిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు.

కుప్పం నుంచే శ్రీకారం

(మూడోపేజీ తరువాయి)

కనిపించకూడదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తివేయాలని, రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. గత ఐదేళ్లు అధికారులు మనసు చంపుకుని పని చేశారని, వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారని తెలిపారు. 'నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు. కానీ గత ఐదేళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థల నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలి. ప్రణాళికలు సిద్ధం చేయండి... మార్పు కనిపించాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు హంద్రీ-నీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయంలో సేంద్రియ విధానాలు తీసుకురావాలని, డైరీ, పిల్క్ సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తామని, ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తామని ఆయన చెప్పారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ఏపీఈసెట్ వెబ్ కౌన్సెలింగ్‌కు నోటిఫికేషన్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ఇంజినీరింగ్‌లో ప్రవేశాల కోసం ఏపీ ఈసెట్-2024 వెబ్ కౌన్సెలింగ్ మొదటి విడత నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేశారు. ఈనెల 30వ తేదీ వరకు అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. ఈనెల 27 నుంచి జులై 3వ తేదీ వరకు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసిన విద్యార్హత సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తారు. జులై 1 నుంచి 4వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక, 5న ఆప్షన్లను మరోసారి మార్చుకునే అవకాశం ఉంటుంది. 8వ తేదీన అభ్యర్థులు పొందిన ర్యాంకులు, వారి రిజర్వేషన్, విభాగాల వారీగా సీట్లను వెల్లడిస్తారు. 9వ తేదీ నుంచి 15 వరకు సీట్లు పొందిన ఆయా కళాశాలల్లో అభ్యర్థులు వ్యక్తిగత వివరాలు అందజేయాలి. జులై 10 నుంచి ఇంజినీరింగ్ తరగతులు నిర్వహిస్తారు.

కేజ్రీవాల్ అరెస్టు

(మూడోపేజీ తరువాయి)

నుంచి ఆప్ నాయకుడిని కోర్టు ముందు హాజరుపరిచిన తర్వాత సీబీఐ కస్టడీ పిటిషన్ దాఖలు చేసింది. ఆ కేసులో కుట్రకోణాన్ని వెలికితీసేందుకు కేజ్రీవాల్‌ను విచారించాల్సిన అవసరం ఉందని కోర్టుకు తెలిపింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇతర నిందితులతో పాటు సాక్ష్యాధారాలతో ఢిల్లీ ముఖ్యమంత్రిని విచారణ చేయవలసిన అవసరం ఉందని పేర్కొంది. కేజ్రీవాల్ అనవసర ఆరోపణలు చేస్తున్నారని సీబీఐ ఆరోపించింది. దీనిపై న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఆదేశాలు జారీ చేసిన వెంటనే సీబీఐ అధికారులు కేజ్రీవాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'అనవసరమైన దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందే మేము ఈ ప్రక్రియ నిర్వహించగలిగాం. నేను (సీబీఐ) నా పని చేస్తున్నాను. ప్రతి కోర్టును సంతృప్తి పరుస్తున్నాం' అని సీబీఐ తరపు న్యాయవాది అన్నారు. అయితే కేజ్రీవాల్‌ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సీబీఐ చేసిన అభ్యర్థనను కేజ్రీవాల్ తరపు న్యాయవాది వ్యతిరేకిస్తూ రిమాండ్ దరఖాస్తు 'పూర్తిగా అస్పష్టంగా ఉంది' అని పేర్కొన్నారు. కేజ్రీవాల్‌పై సీబీఐ విచారణకు సంబంధించిన పత్రాలు, మంగళవారం సాయంత్రం తీహార్ జైలులో ఆతడిని విచారించేందుకు సంబంధించిన కోర్టు ఉత్తర్వులు అందించాలని న్యాయమూర్తిని అభ్యర్థించారు.

సుప్రీంలో పిటిషన్ ఉపసంహరణ

మద్యం కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీ లాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు మంజూరు చేసిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. ఈడీ సవాల్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం ఆ మేరకు తీర్పునిచ్చింది. ఈడీ సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకోకుండానే ట్రయల్ కోర్టు విఫలమైందని, కేజ్రీవాల్‌కు బెయిల్‌పై నిర్ణయం తీసుకొనే సమయంలో ఆలోచన చేయలేదని వెకేషన్ బెంచ్ పేర్కొంది. ఇదిలాఉండగా, ఈ అరెస్టుతో తన బెయిల్‌పై స్టే విధిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను కేజ్రీవాల్ బుధవారం ఉపసంహరించుకున్నారు. న్యాయమూర్తులు మనోజ్ మిశ్రా, ఎస్‌వీఎన్.భట్టితో కూడిన వెకేషన్ బెంచ్ కేజ్రీవాల్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతించింది. హైకోర్టు పూర్తిస్థాయి ఆదేశాలు, సీబీఐ అరెస్టు వంటి కొత్త పరిణామాల నేపథ్యంలో సమగ్ర పిటిషన్ దాఖలు చేస్తామని ఆయన తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ధర్మాసనం అందుకు అనుమతించింది.

నియంతృత్వం... ఎమర్జెన్సీ వంటిది: సునీత

తన భర్త జైలు నుంచి బయటకు రాకుండా ఉండటానికి మొత్తం వ్యవస్థ ప్రయత్నిస్తోందని, ఇది 'నియంతృత్వం', 'ఎమర్జెన్సీ' లాంటిదని కేజ్రీవాల్ భార్య సునీత బుధవారం ఆరోపించారు. కేజ్రీవాల్‌ను సీబీఐ 'అక్రమ కేసులో' అరెస్టు చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. మనీ లాండరింగ్ కేసులో జూన్ 20న తన భర్తకు బెయిల్ లభించిందని, అయితే ఈడీ వెంటనే స్టే తెచ్చుకుందని సునీత 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. 'ఆ మరుసటి రోజే సీబీఐ ఆయనను నిందితుడిగా చేసింది. ఈరోజు అరెస్టు చేసింది. ఆ వ్యక్తి జైలు నుంచి బయటకు రాకుండా చూసేందుకు మొత్తం వ్యవస్థ ప్రయత్నిస్తోంది. ఇది చట్టం కాదు. ఇది నియంతృత్వం, ఇది ఎమర్జెన్సీ' అని సునీత మండిపడ్డారు. కేజ్రీవాల్ అరెస్టును ఆప్ కూడా ఖండించింది. 'నియంత క్రూరత్వం అన్ని హద్దులు దాటాడు!! ఈ రోజు కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చే అవకాశం ఉన్నందున బీజేపీ భయాందోళనకు గురైంది. కేజ్రీవాల్‌ను 'నకిలీ కేసులో' సీబీఐ అరెస్టు చేసింది' అని తెలిపింది. 'సీబీఐ కేజ్రీవాల్ జీని రౌస్ అవెన్యూ కోర్టుకు తీసుకువెళ్లింది. అక్కడ అతని రక్తంలో చక్కెర స్థాయి పడిపోయింది. నియంతా... మీరు ఎన్ని అణచివేతలకు గురిచేసినా, కేజ్రీవాల్ తల వంచరు' అని 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ఇంతకంటే పెద్ద ఎమర్జెన్సీ ఉందని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. ఈ అంశం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పుడు సీబీఐ కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేయడానికి ముందుకొచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ చెత్త రాజకీయాలని, ఇది జరుగుతుందో దేశ ప్రజలకు తెలుసునని ఆప్ ఎంపీ అన్నారు. 'కేజ్రీవాల్ ముఖ్యమంత్రి, ఆయన ఎవరో ఉగ్రవాది లేదా నేరస్తుడు కాదు. సీబీఐ నాలుగు ఛార్జిషీట్లు దాఖలు చేసింది. కానీ కేజ్రీవాల్ గురించి ప్రస్తావించలేదు. ఏమి జరుగుతుందో దేశం మొత్తానికి తెలుసు' అని సంజయ్‌సింగ్ తెలిపారు. పార్టీ ప్రభుత్వం దిగజార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆప్ సీనియర్ నేత జాస్మిన్ షా ఆరోపించారు. 'మీడియాలో సంచలనాలు సృష్టించేందుకు ఆప్, కేజ్రీవాల్, ఇతర నేతల ప్రతిష్ట దిగజార్చేందుకు ఈడీ, సీబీఐలను ఉపయోగించుకుంటున్నారని మొదటి నుంచి చెబుతున్నాం' అని అన్నారు.

బీజేపీ తొండాట

(మూడోపేజీ తరువాయి)

పక్షాలకు చెందిన ఎంపీలు ఓం బిర్లా అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. ఆ తర్వాత ఇండియా ఐక్య సంఘటన తరపున కె.సురేశ్ పేరును శివసేన ఎంపీ అరవింద్ సావంత్ ప్రతిపాదించగా మరికొందరు బలపరిచారు. అనంతరం మూజువాణి ఓటుతో 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. లోక్‌సభ స్పీకర్ పదవి కోసం రెండు నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నిక జరుగుతుందని అంతా భావించారు. కానీ ప్రొటెం స్పీకర్ వాయిస్ ఓటుతో స్పీకర్ ఎన్నికను ముగించడంతో ఓంబిర్లా ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఇండియా ఐక్య సంఘటన ఓటింగ్ కోరినప్పటికీ ఓటింగ్ కోసం పట్టుబట్టకపోవడంతో స్పీకర్ ఎన్నిక ప్రక్రియ వేగంగా ముగిసింది. ప్రధాని నరేంద్రమోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తదితరులు ఓం బిర్లా స్థానం వద్దకు వెళ్లి అభినందనలు తెలిపారు. ఆ తర్వాత ఆయనను స్పీకర్ స్థానం వద్దకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాని మోదీ ఓంబిర్లాపై ప్రశంసలు కురిపించారు. ఆయన పార్లమెంట్ సభ్యులకు మార్గనిర్దేశం చేస్తూ సభలో పెద్దన్న పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. 'రెండోసారి ఈ పీఠాన్ని దక్కించుకున్న మీకు సభ్యులందరి తరఫున శుభాకాంక్షలు. గతంలో బలరాం జక్కర్ తర్వాత వరుసగా రెండోసారి స్పీకర్ పదవి చేపట్టే అవకాశం మీకు వచ్చింది. వచ్చే 5 ఏళ్లు సభ్యులందరికీ మార్గదర్శకంగా ఉంటారని విశ్వాసం ఉంది. దేశ ప్రజల ఆకాంక్షలను పూర్తి చేసేందుకు ఈ సభ తన బాధ్యతను నిర్వహించాలంటే మీ పాత్ర ఎక్కువగా ఉండనుంది' అని మోదీ అన్నారు. ప్రతిపక్ష నేత బిర్లాను అభినందిస్తూ... 'మీ పనిలో ప్రతిపక్షం మీకు సహాయం చేయాలనుకుంటోంది. మీరు మమ్మల్ని సభలో మాట్లాడేందుకు అనుమతిస్తారనే నమ్మకం నాకు ఉంది' అన్నారు. గతంకంటే అధిక స్థాయిలో ఈసారి విపక్షాలు భారతీయుల గొంతుకను సభలో వినిపించనున్నాయని తెలిపారు. సభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఎంపీల సస్పెన్షన్ వంటి చర్యలు స్పీకర్ తీసుకోకూడదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆకాంక్షించారు. ప్రతిపక్షాల పట్ల బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని, ఆయా పార్టీల నాయకులకు సమాన అవకాశాలు కల్పిస్తారని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేత సుదీప్ బంద్యోపాధ్యాయ, డీఎంకే నేత టీఆర్ బాలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సభ పనితీరు ఎల్లప్పుడూ అధికార పక్ష వైఖరిపై ఆధారపడి ఉంటుందని బంద్యోపాధ్యాయ అన్నారు. 17వ లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను ప్రస్తావిస్తూ... ఇది వాంఛనీయం కాదని అన్నారు. మీరు ప్రతిపక్షాన్ని, అధికార పక్షాన్ని ఒకే విధంగా చూడాలి. దయచేసి నిష్పక్షపాతంగా ఉండండి అని బాలు పేర్కొన్నారు.

అంతరాయాలు ఉండరాదని కోరుకుంటున్నా: ఓం బిర్లా

స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ... "అధికార, ప్రతిపక్ష సభ్యులు కలిసి సభను నడపాలి. అందరి మాట వినడం, అందరి అంగీకారంతో సభను నడపడమే భారత ప్రజాస్వామ్య బలం. అందరి అంగీకారంతో సభను నడపాలని నేను ఆశిస్తా. పార్టీ నుంచి ఒక్క సభ్యుడు ఉన్నా... వారికి తగిన సమయం కావాలి' అని బిర్లా అన్నారు. సభలో అంతరాయాలు ఉండకూడదని కోరుకుంటున్నానని అన్నారు. విమర్శలు ఉండవచ్చు కానీ సభను అడ్డుకోవడం సంప్రదాయం కాదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నాయకుడు చిరాగ్ పాశ్వాన్ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగేలా చేసేందుకు ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు పాలిస్తున్న అనేక రాష్ట్రాల్లో, అసెంబ్లీలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు రెండూ అధికార పక్షానికి చెందినవే అన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలన్న ఇండియా ఐక్య సంఘటన డిమాండ్‌ను బీజేపీ అంగీకరించకపోవడంతో లోక్‌సభ స్పీకర్ ఎన్నిక అనివార్యమైన సంగతి విదితమే.

మోదీ, రాహుల్ కరచాలనం

స్పీకర్ ఎన్నిక సందర్భంగా లోక్‌సభలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఓం బిర్లాను స్పీకర్‌గా స్థానం వద్దకు తీసుకువెళ్లాలని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ కోరడంతో ప్రధాని మోదీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓంబిర్లా కూర్చున్న సీటు వద్దకు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ స్థానం వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఓం బిర్లా పక్కనే ఉన్న ప్రధాని మోదీతో రాహుల్ గాంధీ కరచాలనం చేశారు. మోదీ కూడా నవ్వుతూ రాహుల్‌తో చేయి కలిపారు. ఆ తర్వాత ఓం బిర్లాను స్పీకర్ స్థానం వద్దకు తీసుకెళ్లారు.

ఏఐటీయూసీ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి

వెంకటసుబ్బయ్య పిలుపు



విశాలాంధ్ర-నూజివీడు టౌన్: జులై 6,7 తేదీలలో జరగబోయే ఏఐటీయూసీ రాష్ట్ర మేధోమథన సమాలోచన సదస్సును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఏపీ ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ సదస్సు నేపథ్యంలో స్థానిక అమర భవన్‌లో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని రామారావుతో కలిసి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్లు రద్దుచేయాలని, పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని, స్కీం వర్కర్ల జీతాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రబడ్జెట్ ప్రవేశపెట్టనున్న క్రమంలో కార్పొరేట్ సంపద పన్ను పెంపుదల, నిధుల సమీకరణపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏఐటీయూసీతో సహ కేంద్ర కార్మిక సంఘాలు కలిసినట్లు తెలిపారు. ఉద్యోగుల ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని, సామాజిక భద్రత కోసం రూ.9వేల పింఛన్ ఇవ్వాలని, 8వ పే కమిషన్, ఓపీఎస్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. రైతులకు కనీస మద్దతు ధర, బ్యాంకులు, బీమా ప్రైవేటీకరణ ఆపాలని వెంకటసుబ్బయ్య, రామారావు డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, పీఎస్ఎస్ నేత ముఖర్జీ పాల్గొన్నారు.

ఎమర్జెన్సీపై స్పీకర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మరోసారి తన వక్ర బుద్ధిని ప్రదర్శించింది. లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఓం బిర్లా 1975లో నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రస్తావించడం సభలో కలకలం రేపింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ చర్యను ఖండిస్తూ ప్రభుత్వ తీర్మానాన్ని ఓం బిర్లా చదువుతూ... అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగంపై దాడి చేశారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్ష కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ తీవ్ర అభ్యంతరం తెలిపాయి. ఈ నేపథ్యంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. '1975లో అత్యయిక పరిస్థితిని విధించడాన్ని ఈ సభ తీవ్రంగా ఖండిస్తోంది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారికి అభినందిస్తున్నాం. వారు ఎంతగానో పోరాడి భారత రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యతలను నిర్వర్తించారు. 25 జూన్? 1975 భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయంగా నిలిచిపోతుంది. ఆ రోజే అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి చేశారు. భారత దేశం అంటే ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిది అని ప్రపంచదేశాలు కీర్తిస్తాయి. ఇక్కడ ప్రజాస్వామ్య విలువలు, చర్చలను ప్రోత్సహిస్తారు. కానీ ఇందిరా గాంధీ ఇక్కడ నియంతృత్వంతో ప్రజాస్వామ్య విలువలు, భావ ప్రకటనా స్వేచ్ఛను హరించారు. ఎమర్జెన్సీ సమయంలో అనేక మంది ప్రతిపక్ష నాయకులను జైలులో వేశారు. దేశ మొత్తం ఓ కారాగారంగా మారిపోయింది. అప్పటి నియంతృత్వ ప్రభుత్వ మీడియా, స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థపైనా అనేక ఆంక్షలు విధించింది.' అని ఓం బిర్లా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం అత్యయిక స్థితిని ఎదిరించిన వారిని తాము అభినందిస్తున్నామని అన్నారు. అనంతరం నాటి చీకటి రోజులకు నివాళిగా సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దామని సభ్యులను కోరారు. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు. అయితే, స్పీకర్ మాట్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ సహా విపక్ష ఎంపీలు తమ స్థానాల్లో లేచి నిలబడి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కాగా అధికారపక్ష ఎంపీలు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా నినదించడంతో గందరగోళం నెలకొంది.

నేటి తరం తెలుసుకోవాలి: మోదీ

స్పీకర్ ప్రసంగంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "ఎమర్జెన్సీని స్పీకర్ తీవ్రంగా ఖండించినందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్య గొంతు నొక్కి అప్పటి ప్రభుత్వం సాగించిన అన్యాయాలను ఆయన ఎత్తిచూపారు. దాదాపు 50 ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించారు. దాని గురించి నేటి తరం తెలుసుకోవడం చాలా ముఖ్యం. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి... ప్రజాభిప్రాయాన్ని అణచివేసి, సంస్థల నాశనం చేసినప్పుడు సమాజం ఎలా ఉంటుందో చెప్పేందుకు నాటి రోజులే సరైన ఉదాహరణ. నియంతృత్వం ఎలా ఉంటుందో ఎమర్జెన్సీ పరిస్థితుల నుంచి తెలుసుకోవచ్చు" అని మోదీ 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు.

'స్వచ్ఛాంధ్ర' ఖాతా ఖాళీ!

(మూడోపేజీ తరువాయి)

ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు ఉన్నాయని రికార్డుల్లో ఉంది. నిధులు ఎటు మళ్లాయి, ఏం చేశారో నివేదిక సమర్పించాలని అధికారులను పవన్ ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్రప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు మంజూరు చేయగా, రాష్ట్రప్రభుత్వం రూ.20 కోట్లు అందించింది... రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వడ్డీతో రూ.239 కోట్లు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమైతే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని పవన్ స్పష్టం చేశారు. కేంద్ర నిధులను నేరుగా తరలించి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ లభిస్తున్నా వినియోగించకుండా, ఆపై ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన దురదృష్టకర ప్రక్రియ అని, 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. దీన్నిబట్టే వైసీపీ పాలకులు నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే, ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలని, గత ఐదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు సమగ్రంగా చర్చిద్దామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల విభాగం

రెవెన్యూ మంత్రి అనగాని



విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇందుకు శాఖలోని అనుభవజ్ఞులైన అధికారులు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. మంత్రి బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్, భూరికార్డుల శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అనేక ప్రాధాన్యతాంశాలపై సమీక్షించారు. ప్రజలు ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారని మంత్రి అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందజేసేలా రెవెన్యూ యంత్రాంగం మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి వ్యక్తికి జననం నుంచి మరణం వరకు అనేక రకాల సేవలను అందజేయడంలో కీలక పాత్ర పోషించే రెవెన్యూ శాఖ ఎంతో ఓర్పు, నేర్పుతో పనిచేయాలని అధికారులు, ఉద్యోగులకు మంత్రి సూచించారు. రాష్ట్రంలో అమలు చేసే డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం, రీ-సర్వే, రీ-సర్వే గ్రామాల్లోని తుది రికార్డుల స్థితిగతులు, న్యూ సిటిజన్ సర్వీసెస్ అమలు, రెవెన్యూ అధికారులకు అందజేసే సర్వే శిక్షణ, కుల ధృవీకరణ పత్రాల జారీకి అనుసరించే విధివిధానాలు, పెండింగ్ ఫైళ్ల పరిస్థితి తదితర అంశాలపై సీసీఎల్‌ఏ జి.సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక సీఎస్ అజయ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా రాదు

మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: వైసీపీ అధినేత జగన్ కేవలం ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి ఫ్లోర్ లీడరేనని, ప్రతిపక్ష నాయకుడు కాదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రతిపక్ష హోదాకు 10శాతం సీట్లు ఉండాలనే నిబంధన లేదంటూ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి జగన్ రాసిన లేఖను తప్పుపట్టారు. మంత్రి బుధవారం అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజా తీర్పును జగన్ గుర్తించడం లేదని విమర్శించారు. అధికార పార్టీగా తాము హుందా తనంతో వ్యవహరించి మంత్రులతో పాటు ఆయనతో ప్రమాణం చేయించామన్నారు. సలహాదారు సూచనల మేరకే జగన్ లేఖ రాశారా అని ప్రశ్నించారు. శాసనసభ, పార్లమెంటరీ నిబంధనలు ఉండే కౌల్ అండ్ షక్ధర్ పుస్తకం, అసెంబ్లీ రూల్ బుక్ చదవాలని జగన్‌కు హితవు పలికారు. 10శాతం సభ్యులు లేకుండా ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదాతో కేబినెట్ స్థాయి వస్తుందని, దాంతో జులుం చేయొచ్చని అనుకుంటేగనుక ఆ ధోరణి మార్చుకోవాలని సూచించారు. అందరి సభ్యుల్లాగే సభలో మీకూ మాట్లాడే హక్కు ఉంటుందని జగన్‌నుద్దేశించి అన్నారు. నాడు పార్లమెంటులో ఉపేంద్రను ఫ్లోర్‌లీడర్‌గా పేర్కొన్నారేగానీ, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్నారు. 1994లో ప్రతిపక్ష నేతగా పీజేఆర్ లేరని, సీఎల్పీ నేతగా విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్‌గా అప్పటి స్పీకర్ ఆయన్ను గుర్తించారని, బాబూరావు, పీజేఆర్ సీఎల్పీ ఉప నాయకులని, ఇవన్నీ రికార్డుల్లో ఉన్నాయని చెప్పారు. నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హోదా రాదని, అందుకోసం మరో పదేళ్లు పడుతుందన్నారు. జగన్‌కు ఆప్తుడుగా ఉన్న కేసీఆర్ గతంలో తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ప్రతిపక్షహోదా ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేత కావడం తన హక్కనే తరహాలో స్పీకర్‌కు జగన్ లేఖ రాసి బెదిరించే ప్రయత్నం చేశారన్నారు.

కార్మికుల సమస్యలపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలి

రావులపల్లి రవీంద్రనాథ్

విశాలాంధ్ర-గుంటూరు: రాష్ట్రంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రతి వాగ్దా నాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కోరారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఉద్యమాలు చేసినప్పటికీ పోలీసులతో కేసులు పెట్టడం, ముందస్తు అరెస్టులు చేయడం తదితర చర్యలతో ఉద్యమాలను అణచివేసిందన్నారు. ఈ నేపథ్యంలో కార్మికవర్గం తీవ్ర పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం గద్దె దిగిందని గుర్తు చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కార్మికులు చేపట్టిన ఉద్యమాలకు మద్దతు తెలపడంతో పాటు అనేక ఉద్యమాలలో నారా లోకేశ్ ప్రత్యక్షంగా పాల్గొన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో కార్మిక శాఖ, కార్మిక చట్టాలు నిర్వీర్యం అయ్యాయని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల నిధులు దారిమళ్లించారని తెలిపారు. కనీస వేతనాల కమిటీ రద్దు చేశారని, కనీస వేతనాలు ఎక్కడా అమలు జరగలేదని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలకు సంబంధించి బీఓసీలను పునరుద్ధరించి దానికి కోటి రూపాయలు ఇస్తానని, నిధులు కూడా సమకూరుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారని, దానిని అమలుపరిస్తే కార్మికుల సంక్షేమ పథకాల అమలుకు దోహదపడతాయని అన్నారు. కార్మిక శాఖను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని, ఆ శాఖలో ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. 42 రోజుల పాటు నిరవధిక సమ్మె చేసిన అంగన్‌వాడీల దీక్షా శిబిరాలలో పాల్గొన్న టీడీపీ నేతలు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని ప్రకటించారని, అంగన్‌వాడీలపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరిస్తామని తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించాలని చూస్తే టీడీపీ వ్యతిరేకించిందన్నారు. ఆయా సమస్యలపై ఆ శాఖ మంత్రితో పాటు నారా లోకేశ్‌ను అంగన్‌వాడీల నాయకత్వం కలిశారని, తక్షణమే హామీలను అమలు చేయాలని కోరినట్లు వెల్లడించారు. కార్మిక చట్టాలు, గతంలో విస్మరించిన చట్టాలు, ఏయే చట్టాలను పునరుద్ధరించాలనే అంశాలపై చర్చించడానికి జులై 6, 7 తేదీలలో నూజివీడులో వర్క్‌షాపు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందులో తీసుకున్న నిర్ణయా లపై 8న విజయవాడలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర విస్తృత కౌన్సిల్ భవిష్యత్ కార్యా చరణను రూపొందించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వద్దే బాలయ్య, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ పార్టీల నిర్వీర్యానికి బీజేపీ కుట్ర

అకాలీదళ్ నేత సర్నా

న్యూదిల్లీ: ఆపరేషన్ లోటస్ ద్వారా ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయాలని బీజేపీ కోరుకుంటోందని శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఏడీ) దిల్లీ చీఫ్ పరంజిత్ సింగ్ సర్నా బుధవారం ఆరోపించారు. ఇది బూటకపు ఆరోపణ అని కాషాయ పార్టీ భావిస్తే ఆ పార్టీ నేతలను తాను చర్చకు ఆహ్వానిస్తానని, వారు ఆపరేషన్ లోటస్ చేపట్టినట్టు నిరూపిస్తానని ఆయన సవాల్ విసిరారు. ప్రాంతీయ పార్టీలను కబళించాలని, నిర్వీర్యం చేయాలని బీజేపీ భావిస్తోందని, దీన్ని తాము అడ్డుకుంటామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో అకాలీ దళ్ వెనుకబడిన క్రమంలో పార్టీ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్ వైదొలగాలని కొందరు పార్టీ నేతలు అసమ్మతి గళం వినిపించిన నేపథ్యంలో పరంజిత్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్గతంగా అసమ్మతి ఎదుర్కొంటున్న బాదల్‌కు లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మరింత ప్రతికూలంగా మారాయి. పార్టీ నాయకత్వంలో మార్పులు చేపట్టాలని సీనియర్ నేతలు పర్మిందర్ సింగ్ ధిండ్సా, బిబి జాగీర్ కౌర్ సహా అనేక మంది తిరుగుబాటు బావుటా ఎగరవేయగా, మరికొందరు సీనియర్ నేతలు బాదల్‌కు బాసటగా నిలిచారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి

ఓబులేసు డిమాండ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులందరికి కనీస వేతన చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఓబులేసు డిమాండ్ చేశారు. కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలంలోగల పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓబులేసు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికి పాలకులు కనీస వేతనం అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. జిల్లా అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వలంటీర్లు లక్షా 36వేల మంది త్రిశంకు స్వర్గంలో ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినదాని ప్రకారం రూ.10వేల వేతనం ద్వారా వలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించాలని ఓబులేసు సూచించారు. గనుల శాఖలో అవకతవకలు జరిగాయనే క్రమంలో సంస్థకు తాళం వేయడంతో రూ.10కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సంస్థ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. గనుల శాఖలో అవినీతి జరిగితే ఆ సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలే తప్ప సంస్థను మూసివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి నిర్మాణానికి కేంద్ర నిధులను సమీకరించాలని చంద్రబాబుకు సూచించారు. వ్యవసాయ చట్టాల పూర్తి స్థాయి అమలుకు డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూల్చివేతల ధోరణిని విడనాడి ప్రజల సంక్షేమం, సుపరిపాలన, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్, ఐపీఎస్‌లపై ప్రస్తుత పాలకులు సానుకూలంగా వ్యవహరించి సంక్షేమ పాలన అందించేలా ముందడుగు వేయాలని ఓబులేసు సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు రామకృష్ణ, హరి, పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, నాయకుడు మచ్చా శ్రీను పాల్గొన్నారు.

'అగ్నిపథ్' రద్దు చేయాలి

ఏఐవైఎఫ్ ఆందోళనలో పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): దేశ భద్రతను పణంగా పెట్టే అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలోనే సైనిక నియామకాలు చేపట్టాలని కేంద్రాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా బుధవారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో సమాఖ్య నగర సమితి అధ్వర్యంలో ఆందోళన జరిగింది. రాజేంద్రబాబు మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థ ప్రైవేటీకరణకు పూనుకోవడం మోదీ ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. జవాన్లకు నాలుగేళ్ల ఉద్యోగం... ఎటువంటి పెన్షన్, సదుపాయాలు లేకపోవడాన్ని బట్టి దేశభద్రతపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతున్నదన్నారు. అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నట్లు తెలిపారు. రక్షణశాఖలోని 1,04,653 ఖాళీల తక్షణ భర్తీకి ఆయన డిమాండ్ చేశారు. 100 మంది అగ్నివీరులను నియమిస్తే వారిలో 25 మందిని పర్మినెంట్ చేసి, మిగిలిన 75 మంది నాలుగేళ్ల తర్వాత రూ.11 లక్షలు ఇచ్చి ఇంటికి పంపేస్తారని వ్యాఖ్యానించారు. ఈ పథకంపై కేంద్రం పూటకో ప్రకటన చేస్తుండ టంతో తీవ్ర అయోమయ పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ఇకనైనా కుయుక్తులు మాని అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఏఐవైఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, సహాయ కార్యదర్శులు శింగంశెట్టి మోహన్ ప్రసాద్, రాము, ఉపాధ్యక్షులు శీరం రవికుమార్, ఎస్ లాల్మోహన్, గుంజా క్రాంతి, ఐతం ఆంజనేయులు, కె.కార్తీక్, పి.హరీశ్, గాడి అజయ్, అయ్యప్ప పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్లకు వినతులు

గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రైతాంగ సమస్యల పరిష్కారానికిగాను గురువారం రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చుకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచాలని, వడ్డీలేని పంట రుణాలును రూ.3 లక్షల వరకు, పావలా వడ్డీతో రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని ఆయన బుధవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు అందించాలని, నీటి పారుదల ప్రాజెక్టుల కింద ఉన్న ప్రధాన కాలువలు, చిన్న, పెద్ద కాలువలతో పాటు డెల్టా ప్రాంతాల్లో మురుగునీటి కాలువుల మరమ్మతులు చేపట్టాలన్నారు. గత ప్రభుత్వం రైతాంగానికి చెల్లించాల్సిన బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. గత రబీ కాలంలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం బకాయిలను రైతాంగానికి వెంటనే చెల్లించాలని కోరారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాన్నారు. లాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని, ఖరీఫ్ సాగుకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు, వరి, వేరుశనగ, కంది తదితర విత్తనాలను 90శాతం సబ్సిడీపై ఇచ్చి రైతాంగానికి ఆదుకోవాలని కొత్త ప్రభుత్వాన్ని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఎద్దులు, బండ్లు, నాగలి తదితర పనిముట్ల కొనుగోలుపై 50 శాతం సబ్సిడీ, ట్రాక్టర్లకు 50 శాతం సబ్సిడీపై డీజిల్ సరఫరా చేయించాలని, కల్తీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొనేలా చట్టంలో మార్పులు తేవాలని కోరారు. ఈ తరహా డిమాండ్లతో తహసీల్దారు కార్యాలయాల వద్ద వినతులు అందజేసే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర రైతాంగానికి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.

మంత్రులు జనార్దన్‌రెడ్డి, వీరాంజనేయులు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బీసీ జనార్దన్ రెడ్డి, సాంఘిక సంక్షేమ, వికలాంగులు, గ్రామ సచివాలయ, వలంటీర్ల శాఖ మంత్రిగా డోలా బాల వీరాంజనేయ స్వామి బుధవారం రాష్ట్ర సచివాల యంలో బాధ్యతలు స్వీకరించారు. తొలుత వేద పండితుల సమక్షంలో కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా శింగరా యకొండ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠ శాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సీఈసీ 80 సీట్లతోపాటు ఎంపీసీ 40సీట్లు, బైపీసీ 40 సీట్లు అదనంగా మంజూరునకు, బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో కోల్డ్ స్టోరేజ్ యూనిట్ మంజూరు, సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కల్పిస్తూ మూడు దస్త్రాలపై సంతకాలు చేశారు.

గుంతలు లేని రోడ్లలే లక్ష్యం: జనార్దన్‌రెడ్డి

రాష్ట్రంలోని గుంతలు లేని రోడ్లు ఉండేలా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తామని జనార్దన్‌రెడ్డి తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014-19లో ఆర్&బీ శాఖకు బడ్జెట్లో రూ.14,970 కోట్లు కేటాయిస్తే రూ.12,064 కోట్లు అనగా 80శాతం ఖర్చు చేసి రహదారులకు మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 8,164 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 12,653 కిమీల రాష్ట్ర రహదారులు, 27,062 కిలోమీటర్ల ముఖ్య జిల్లా రహదారులు, 5,663 గ్రామీణ రహదారులు కలిపి 53,542 కిలోమీటర్లలో 45,378 కిమీలు రాష్ట్ర పరిధిలో ఉన్నట్లు తెలిపారు. 9,080 కిలోమీటర్ల రోడ్లు అధ్వానస్థితిలో ఉన్నాయని, 8,161 కిలోమీటర్లు ప్రధాన జిల్లా రహదారులు, 3,340 కిలోమీటర్ల రాష్ట్ర రహదారుల మరమత్తులకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తా: వీరాంజనేయులు

సాంఘిక సంక్షేమ, వికలాంగులు, గ్రామ సచివాలయ, వలంటీర్ల మంత్రిగా తన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని డోలా వీరాంజనేయులు చెప్పారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ షెడ్యూలు తెగల విద్యార్థులకు ఫీజుల మంజూరులో సాంఘిక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుందని, ఫీజు బకాయిలు చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. 2023-24కిగాను వివిధ పథకాల బకాయిలను వివరించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల పథకం కింద మొత్తం రూ.2,505.56 కోట్లు ఉండగా ఎస్సీ విద్యార్థులకు రూ.131.82 కోట్లు, హాస్టల్ బిల్లుల మొత్తం రూ.20.71 కోట్లు బకాయి ఉన్నట్లు చెప్పారు. కులాంతర వివాహాల (ఎస్సీల) కోసం మొత్తం రూ.21.87 కోట్లు స్థూలంగా అన్ని పథకాలకు విడుదల కావాల్సిన మొత్తం రూ.3,573.22 కోట్లగా తెలిపారు.

కొత్త డీజీపీకి ముప్పాళ్ల అభినందన

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్రప్రదేశ్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ ద్వారక తిరుమలరావును సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్న తిరుత్తయ్య శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి ప్రధాన పోలీసు కార్యాలయంలో బుధవారం తిరుమతలరావును కలిశారు. సమర్థ అధికారికి డీజీపీ బాధ్యతలు ఇవ్వడం హర్షణీయమని ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర పురోభివృద్ధికి శాంతి భద్రతలు కాపాడటం కీలకమని చెప్పారు. తిరుమలరావు తన విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు.

పఠాన్‌కోట్‌లో హైఅలర్ట్

సాయుధ ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు అనుమానం

శ్రీనగర్: భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలో భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తిం చాయి. దీంతో బుధవారం జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించారు. గ్రామాల్లో దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బోర్డర్ రేంజి డీఐజీ రాకేశ్ కుశాల్ మాట్లాడుతూ గతరాత్రి అనుమానాస్పద కదలికలను గుర్తించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టినట్లు తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎఫ్ సహా అన్ని భద్రతా సంస్థలకు అలర్ట్‌లు జారీ చేశామన్నారు. పఠాన్‌కోట్ ఎస్ఎస్‌పీ సుహైల్ ఖాసీం మిర్ వివరాలు వెల్లడిస్తూ... 'ఇద్దరు సాయుధులు కోట్ భట్టియాన్ గ్రామ పరిసరాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించాం. ఈ ప్రాంతం జమ్మూ కశ్మీర్‌లోని కథువా జిల్లాతో సరిహద్దులు పంచుకొంటోంది. ఈ అనుమానితులే కథువాలోని కోట్ పన్నూలో సంచరించినట్లు తెలిసింది' అని వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన పాక్ నుంచి కథువా జిల్లా సుక్‌పాల్ గ్రామంలోకి చొరబడిన ఇద్దరు అనుమాని తులను భద్రతా దళాలు కాల్చిచంపాయి. 2016 జనవరిలో పఠాన్‌కోట్‌లోని వాయుసేన స్థావరంపై ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. అప్పట్లోనూ వారు తొలుత వీధుల్లో తిరుగుతూ వాహనాలను హైజాక్ చేసి వైమానిక స్థావరంలోకి ప్రవేశించారు. ఆ తర్వాత అక్కడే భారీగా పెరిగిన గడ్డిలో నక్కారు. తెల్లవారుజామున సిబ్బంది క్వార్టర్స్‌లోకి ప్రవేశించి దాడి చేసి పలువురి ప్రాణాలు బలిగొన్న విషయం తెలిసిందే. వీరిని పూర్తిస్థాయిలో మట్టుబెట్టడానికి కొన్ని రోజులు వాయుసేన, ఇతర భద్రతా దళాలు శ్రమించాల్సి వచ్చింది.

కంగనా, చిరాగ్ పాశ్వాన్ ఎదురుపడిన వేళ...

న్యూదిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఎన్నిక వేళ... పార్లమెంట్ ప్రవేశ ద్వారం వద్ద బుధవారం ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, బీజేపీ ఎంపీ కంగనా రనావత్ పరస్పరం ఎదురు పడ్డారు. ఒకరినొకరు పలకరించుకున్నారు. గతంలో వీరిద్దరు కలిసి బాలీవుడ్‌లో ఓ సినిమా చేశారు. 2011లో మిలే నా మిలే హమ్ చిత్రంలో వీరిద్దరు కలిసి నటించారు. ఈ చిత్రం విడుదలైంది కానీ...సాధించలేదు. దీంతో చిరాగ్ పాశ్వాన్ సినిమా రంగానికి గుడ్ బై చెప్పేశారు. అనంతరం తన ఇష్టమైన రాజకీయ రంగంలోకి ఆయన ప్రవేశించారు. కానీ కంగనా రనావత్ మాత్రం బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో అడుగు పెట్టింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆమె విజయం సాధించింది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఒకే చిత్రంలో వీరిద్దరు నటించారు. ప్రస్తుతం పార్లమెంట్ వేదికగా ఒకరునొకరు కలుసుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో అటు మీడియాలోనూ, ఇటు సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారింది.

ముగ్గురు ఉగ్రవాదుల కాల్చివేత

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలు కలకలం రేపాయి. దీంతో రంగంలోకి దిగిన భద్రతా దళాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ముష్కరులకు, భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. డోడా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఉగ్రవాదులే ఇటీవల భారత సైన్యంపై కాల్పులు జరిపి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు ఇటీవల వరుస దాడులకు పాల్పడుతున్నారు. దీంతో డోడా, రాజౌరీ, పూంచ్ ప్రాంతాల్లో వీరిని ఏరివేసే ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం ఆపరేషన్ మొదలుపెట్టిన భద్రతా దళాలకు... అక్కడ ఉగ్రవాదులు సంచరిస్తున్నా రనే సమాచారం వచ్చింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వారిపై కాల్పులు జరిపాయి. ఇందులో ముగ్గురు కుట్రదారులు హతమయ్యారు. భద్రతా దళాలపై జూన్ 11న ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఐదుగురు సైనికులతో పాటు ఓ పోలీసు అధికారి తీవ్ర గాయాలపాలయ్యారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2024-26, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.